

నిర్భయమైన కథనం నిష్పాక్షికం

22ND ANNIVERSARY

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



బుధవారం 04-11-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 190 రూ॥ 6.00

తెలంగాణ రాజకీయాల్లో కదలిక తెచ్చిన

అమిత్‌షా పర్యటన





- చిరంజీవి, రాంచరణ్‌తో వ్యూహాత్మక భేటీలు
- మై హోమ్స్ రామేశ్వరరావుతో మర్యాదపూర్వక భేటీ వెనుక మతలబేంటి?
- సమావేశాల వెనుక సామాజిక కోణాలు
- బీఆర్ఎస్‌తో అధికారిక పొత్తు లేనట్టే
- అంతర్గత సహకారం వుండే అవకాశం
- హైదరాబాద్ పర్యటనతో అనుకున్న ఫలితాలు సాధించిన అమిత్‌షా
- బీజేపీ నాయకత్వానికి దిశానిర్దేశం
- స్తబ్దుగా వున్న రాజకీయాల్లో కదలిక తెచ్చిన పర్యటన











పాదయాత్రతో బీజేపీ శ్రేణుల్లో జోష్ నింపిన హోంమంత్రి





హైదరాబాద్, నేటిధాత్రి:

కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన (నవంబర్ 2, 2026) తెలంగాణ రాజకీయాల్లో కదలిక తెచ్చిందనే చెప్పాలి. ఢిల్లీలో విపక్షాల 'ఓటు బచావో – దేశ్ బచావో' నిరసనకు కౌంటర్‌గా, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగింది. హైదరాబాద్ చేరుకున్న వెంటనే అమిత్ షా పాతబస్తీలోని చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 'లోక్‌తంత్ర బచావో – అరాచకత హఠావో' (ప్రజాస్వామ్యాన్ని రక్షించండి – అరాచకాన్ని అంతం చేయండి) అనే నినాదంతో బషీర్‌బాగ్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుండి మొజంజాహి (ఎంజే) మార్కెట్ వరకు సాగిన భారీ పాదయాత్రలో ఆయన పాల్గన్నారు. ఈ ర్యాలీలో కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుతో పాటు ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్ తదితరులు పాల్గన్నారు.బేగంపేటలోని ఐటీసీ కాకతీయ హోటల్‌లో అమిత్ షా ప్రముఖులతో లంచ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌లు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. సినీ రంగాన్ని వేధిస్తున్న అత్యంత కీలకమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దుర్వినియోగం, డీప్‌ఫేక్స్, మార్ఫింగ్ వంటి అంశాలను చిరంజీవి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మహిళా నటీమణుల గౌరవానికి భంగం కలిగిస్తున్న ఈ సాంకేతిక దుర్వినియోగంపై కఠిన చట్టాలు తేవాలని కోరారు.ఈఅంశంపై అమిత్ షా సానుకూలంగా స్పందిస్తూ, తక్షణమే పరిశీలించి కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీనికి సంబంధించిన సమన్వయ బాధ్యతలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి అప్పగించారు.అలాగే మైహోమ్ గ్రూప్ అధినేత జూపల్లి రామేశ్వరరావు కూడా అమిత్ షాను మర్యాదపూర్వకంగా కలిశారు.యాత్ర ముగింపులో ఎంజే మార్కెట్ వద్ద జరిగిన భారీ బహిరంగ సభలో అమిత్ షా కాంగ్రెస్, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిలపై రాజకీయంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణను కాంగ్రెస్ పార్టీ తమ "ఏటీఎం"గా మార్చుకుందని, ఢిల్లీలో రాహుల్ గాంధీ కోసం ఇక్కడ 'ఆర్ఆర్ ట్యాక్స్' (రాహుల్-రేవంత్ ట్యాక్స్) వసూలు చేస్తున్నారనిఆరోపించారు.ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 13 కోట్ల మందిలో 3 కోట్ల మంది చొరబాటుదారులు ఉన్నారని, చొరబాటుదారులను ఏరివేయడంలో వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేశారు. ఈవీఎంలు, ఎస్ఐఆర్ అంశాలపై చర్చకు సిద్ధమా అంటూ హైదరాబాద్ వేదికగా రాహుల్ గాంధీకిసవాల్ విసిరారు.కాంగ్రెస్ అవినీతిని కేవలం బీజేపీ మాత్రమే అడ్డుకోగలదని, తెలంగాణలో తదుపరి బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ పర్యటన మరియు పాదయాత్ర విజయవంతం కావడంతో తెలంగాణ కమలనాథులలో కొత్త ఉత్సాహం నెలకొంది. రాబోయేరోజుల్లో రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, అంతర్గత విభేదాలను పక్కనబెట్టి సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర నేతలకు అమిత్ షా దిశానిర్దేశం చేశారు.అమిత్ షా తన ప్ర సంగంలో కాంగ్రెస్‌ను మాత్రమే టార్గెట్ చేస్తూ, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌పై విమర్శల తీవ్రతను తగ్గించడం రాజకీయ విశ్లేషకులలో సరికొత్త చర్చకు దారితీసింది. భవిష్యత్తులో బీజేపీ-బీఆర్ఎస్ రాజకీయ సమీకరణలపై ఇదొక సంకేతమా అనే కోణంలో పొలిటికల్ సర్కిల్స్‌లో విశ్లేషణలు మొదలయ్యాయి.

పొత్తులపై పొలిటికల్ టాక్

తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ – బీఆర్ఎస్ పొత్తుల గురించిన టాక్ ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటుంది. ముఖ్యంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన నేపథ్యంలో విశ్లేషకులు దీనిపై రకరకాలుగా అంచనాలు వేస్తున్నప్పటికీ, రెండు పార్టీల అగ్రనేతలు మాత్రం ఈ ఊహాగానాలను పూర్తిగా కొట్టిపారేస్తున్నారు. 2028 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకోదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తమ 26 సంవత్సరాల రాజకీ య ప్రస్థానంలో ఒక్కసారి కూడా బీజేపీతో జతకట్టలేదని, 2014, 2018, 2023 ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేశామని ఆయన గుర్తుచేశారు. భావజాలపరంగా, సైద్ధాంతికంగా రెండు పార్టీలు వేర్వేరు ధ్రువాలని, కాబట్టి బీజేపీతో కలవడం సాధ్యం కాదని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.తెలంగాణలో బీఆర్ఎస్‌తో తాము ఎలాంటి పొత్తు పెట్టుకోబోమని కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి సైతం స్పష్టం చేశారు. ఒకవేళ ఆ పార్టీ ముందుకు వచ్చినా తాము సిద్ధంగా లేమని, ఒంటరిగానే ప్రజాక్షేత్రంలో పోరాడుతామని ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాం గ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా అటు బీజేపీ, ఇటు బీఆర్ఎస్ విడివిడిగా విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు విమర్శల తీవ్రత తగ్గించిన ప్రతిసారీ పొలిటికల్ సర్కిల్స్‌లో పొత్తుల గురించిన ఊహాగానాలు తెరపైకి వస్తుంటాయి. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం రెండు పార్టీలు తామే కాంగ్రెస్‌కు అసలైన ప్రత్యామ్నాయం అని నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్నాయి.

కాదంటే ఔననిలే...

రాజకీయాల్లో నాయకులు ఒక విషయాన్ని బలంగా ఖండించినప్పుడు, తెరవెనుక దానికి భిన్నమైన వ్యూహాలు నడుస్తున్నాయనే అనుమానాలు రావడం సహజం. అయితే, తెలంగాణలో బీజేపీ -బీఆర్ఎస్ పొత్తు సాధ్యమేనా అనే అంశాన్ని పరిశీలిస్తే, ఇరు పార్టీల రాజకీయ మనుగడ, సై ద్ధాంతిక పరమైన పరిమితులు మరియు క్షేత్రస్థాయి సమీకరణాలను బట్టి భిన్నమైన విశ్లేషణలు ఉన్నాయి. మరి ఈ పొత్తు వాస్తవరూపం దాలుస్తుందా లేక కేవలం ఊహాగానాలేనా అనే విష యంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. అటు బీజేపీకి, ఇటు బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌ను ఓడించడమే తక్షణ లక్ష్యం. ఓట్లు చీలిపోకుండాఉండాలంటే అవగాహన అవసరమనేది ఒక వాదన. పార్లమెంట్‌లో కీలక బిల్లుల ఆమోదం స మయంలో గతంలో బీఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్) కేంద్ర ప్రభుత్వానికి పరోక్షంగా మద్దతు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరనే సూత్రంప్రకారం, ఎన్నికల నాటికి సమీకరణాలు మారవచ్చనే చర్చలు పొలిటికల్ సర్కిల్స్‌లో ఎప్పుడూ నడుస్తూనే ఉంటాయి.

పొత్తుకు ఎదురవుతున్న సవాళ్లు

బీఆర్ఎస్‌కు పార్టీకి మైనారిటీ ఓటు బ్యాంక్ చాలా కీలకం. బీజేపీతో పొత్తు పెట్టుకుంటే ఆ సాం ప్రదాయ ఓట్లను పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉంది.తెలంగాణ సెంటిమెంట్‌తో పుట్టిన పార్టీగా,జాతీయ పార్టీ అయిన బీజేపీతో కలవడం ద్వారా తన స్వతంత్ర అస్తిత్వాన్ని కోల్పోవడానికి సిద్ధంగా లేదు.గత ఎన్నికల్లో "బీజేపీ-బీఆర్ఎస్ ఒక్కటే" అని కాంగ్రెస్ చేసిన ప్రచారం వల్లే తాము ఓడిపోయామని బీఆర్ఎస్ నమ్ముతోంది. ఇప్పుడు నిజంగానే కలిస్తే ఆ ప్రచారాన్ని నిజం చేసినట్లవుతుంది.ఇక బీజేపీ విషయానికి వస్తే ముస్లిం రిజర్వేషన్ల రద్దు వంటి అంశాలపై బీజేపీ పోరాడు తోంది. బీఆర్ఎస్‌తో కలిస్తే తమ హిందుత్వ నినాదం బలహీనపడుతుంది. తెలంగాణలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం తామేనని బీజేపీ భావిస్తోంది. బీఆర్ఎస్‌తో కలిస్తే ఆ పార్టీ చేసిన తప్పులనుకూడా మోయాల్సి వస్తుంది.అవినీతికి వ్యతిరేకంగా పోరాడతామని చెప్పే బీజేపీ, బీఆర్ఎస్‌తో చేతులు కలిపితే క్యాడర్‌లో మరియు ప్రజల్లో విశ్వసనీయత దెబ్బతింటుంది.మొత్తంమీద చెప్పాలంటే 2028 ఎన్నికల నాటికి ఈ రెండు పార్టీలు బహిరంగంగా పొత్తు పెట్టుకునే అవకాశాలు చా లా తక్కువ.అయితే, కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోకుండా ఉండేందుకు కొన్ని స్థానాల్లో అంతర్గత అవగాహన లేదా పరోక్ష వ్యూహాలు ఉండే అవకాశాలను కొట్టిపారేయలేము. కానీ, బహిరంగ పొత్తు అనేది ఇరు పార్టీల సాంప్రదాయ ఓటర్లను దూరం చేసే ప్రమాదం ఉన్నందున, నాయకులు చెబుతున్న ఖండనల్లో కొంత వాస్తవికత కూడా ఉందనేది విశ్లేషకుల అభిప్రాయం.

చిరంజీవి, రాంచరణ్‌లతో భేటీ వెనుక...

హైదరాబాద్ పర్యటనలో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మెగాస్టార్ చిరంజీవి మరి యు రామ్ చరణ్‌లను కలవడం వెనుక కేవలం సాంస్కృతిక అనుసంధానమే కాకుండా వ్యూహా త్మక రాజకీయ మైలేజీ మరియు సామాజిక సమీకరణాల కోణం కూడా దాగి ఉందని రాజకీయవిశ్లేషకులు భావిస్తున్నారు. బీజేపీ అగ్రనేతలు దీనిని సాధారణ "ప్రముఖులతో భేటీ"గా కొట్టిపారేసినప్ప టికీ, దీని వెనుక ఉన్న స్పష్టమైన వ్యూహాలు ఇక్కడ ఉన్నాయి. చిరంజీవి తమ్ముడైన పవన్‌కళ్యాణ్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఉప ముఖ్యమంత్రిగా, ఎన్డీఏ (చీనూ) కూటమిలో అత్యంత కీలక భాగస్వామిగా ఉన్నారు. హైదరాబాద్‌లో చిరంజీవి, రామ్ చరణ్‌లను గౌరవించడం ద్వారా మెగా కుటుంబం పట్ల మరియు వారి అభిమానుల పట్ల బీజేపీకి ఉన్న ఆదరణను చాటుకున్నట్ల యింది. ఇది రెండు తెలుగు రాష్ట్రాల్లోని కూటమి బంధాన్ని మానసికంగా మరింత బలోపేతం చేయడానికి ఉ పయోగపడుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో (ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో మరియు తెలంగాణలోని కొన్ని సరిహద్దు జిల్లాల్లో) కాపు సామాజిక వర్గం ఓట్లు అత్యంత కీలకం. ఆ సా మాజిక వర్గానికి ఐకాన్‌గా ఉన్న చిరంజీవి కుటుంబంతో అమిత్ షా వంటి అగ్రనేత భేటీ కావ డం వల్ల ఆ వర్గ ఓటర్లలో బీజేపీ పట్ల ఒక సానుకూల దఅక్పథం ఏర్పడే అవకాశం ఉంది. ఆర్ఆర్ఆర్ సినిమాతో అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చుకున్న రామ్ చరణ్‌కు యువతలో విపరీతమైనఫాలోయింగ్ ఉంది.రాజకీయాలకు అతీతంగా యువతను, సినిమా ప్రేమికులను ఆకట్టుకోవడానికి ఇటువంటి స్టార్ ఇమేజ్ ఉన్న నటులతో భేటీలు ఉపయోగపడతాయి. ఇది సోషల్ మీడియా లో బీజేపీకి మరియు అమిత్ షా పర్యటనకు మరింత విపరీతమైన ప్రచారాన్ని తెచ్చిపెట్టింది. ఈభేటీలో సినీ ఇండస్ట్రీని వేధిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దుర్వినియోగం, డీప్‌ఫేక్స్ వంటి సమకాలీన సాంకేతిక సమస్యలపై చర్చ జరిగింది.ఈ అంశంపై అమిత్ షా సానుకూలంగా స్పం దించి, తక్షణమే కేంద్ర ప్రభుత్వం ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం ద్వారా.. తాము కేవలం రాజకీయాలే కాకుండా పరిశ్రమల డిజిటల్ భద్రత మరియు కళాకారుల హక్కుల పట్ల కూడా అంతే నిబద్ధతో ఉన్నామనే సంకేతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లగలిగారు.గతంలో హైదరాబాద్ వచ్చినప్పుడు జూనియర్ ఎన్టీఆర్, నితిన్‌లను కలిసినట్లే.. ఇప్పుడు మెగా ఫ్యామిలీని కలవడం ద్వారా సినీ గ్లామర్ మైలేజీని పొందుతూనే, తెరవెనుక ప్రాంతీయ, సామాజిక సమీకర ణాలను తమకు అనుకూలంగా మార్చుకోవడం బీజేపీ అగ్రనాయకత్వం అనుసరించిన ద్విముఖ వ్యూహంగా విశ్లేషకులు భావిస్తున్నారు.

మైహోమ్ రామేశ్వరరావుతో...

హైదరాబాద్ పర్యటనలో భేగంపేట ఐటీసీ కాకతీయ హోటల్‌లో జరిగిన ప్రత్యేక లంచ్ మీటింగ్‌లో మైహోమ్ గ్రూప్ అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్త జూపల్లి రామేశ్వరరావు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మర్యాదపూర్వకం గా భేటీ అయ్యారు. అధికారికంగా దీనిని సౌజన్యపూర్వక సమావేశంగానే పేర్కొన్నప్పటికీ, తెలంగాణ సామాజిక, ఆర్థిక రంగాల్లో అత్యంత ప్రభావవంతమైనవ్యక్తితో జరిగిన ఈ భేటీ వెనుక బలమైన రాజకీయ, వ్యూహాత్మక ప్రాధాన్యత దాగి ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేసే వ్యూహంలో భాగంగా బీజేపీ కేవలం రాజకీయ శ్రేణులనే కాకుండా, రాష్ట్ర ఆర్థిక, పారిశ్రామిక రంగాన్ని ప్రభావితం చేయగల కీలక శక్తుల మద్దతును కూడగట్టాలని చూస్తోంది.రియల్ ఎస్టేట్, సిమెంట్, మీడియా వంటి రంగాల్లో బలమైన నెట్‌వర్క్ కలిగిన మైహోమ్ గ్రూప్ అధినేతతో భేటీ కావడం ద్వారా కార్పొరేట్‌వర్గాలకు బీజేపీ ఒక స్పష్టమైన భరోసా ఇచ్చే ప్రయత్నం చేసిందని విశ్లేషిస్తున్నారు.జూపల్లి రామేశ్వరరావు ఉమ్మడి మహబూబ్‌నగర్ (పాలమూరు) జిల్లాకు చెందిన బలమైన సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.దక్షిణ తెలంగాణలో ముఖ్యంగా పారిశ్రామిక మరియు సామాజిక వ ర్గాల్లో ఆయనకున్న పట్టును, సంబంధాలను భవిష్యత్తు రాజకీయాల్లో సానుకూలంగా మలుచుకోవాలనేది కమలనాథుల అంతర్గత ఆలోచనగా తెలుస్తోంది.జూపల్లి రామేశ్వరరావు వ్యాపారవేత్తగానే కాకుండా ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో, ముఖ్యంగా ముచింతల్ లోని 'సమతా మూర్తి' (శ్రీ రామానుజాచార్య) ప్రాజెక్టు నిర్మాణం లో అత్యంత కీలక పాత్ర పోషించారు.గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా వంటి వారు ఈ కేంద్రాన్ని సందర్శించినప్పుడు జూపల్లి వారితో కలిసి పనిచేశారు. ఆ పాత పరిచయాల నేపథ్యంలో జాతీయ నాయకత్వానికి, స్థానిక ఆర్థిక శక్తులకు మధ్య సంబంధాలు మరింత బలపడేలా ఈ భేటీ ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.రా ష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలు, రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన విధా నాలపై కఠినంగా వ్యవహరిస్తోందనే చర్చ నడుస్తున్న తరుణంలో, కేంద్ర హోంమంత్రి స్వయంగావచ్చి ఇక్కడి అగ్ర పారిశ్రామికవేత్తలను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.కేంద్ర ప్రభుత్వం మరియు బీజేపీ ఎల్లప్పుడూ పారిశ్రామిక వఅద్ధికి, ఇక్కడి వ్యాపార వర్గాల రక్షణకు అండగా ఉంటాయనే భరోసాను ఈ సమావేశం ద్వారా పరోక్షంగా పంపినట్లయిందని పొలిటికల్ సర్కిల్స్ అంచనా వేస్తున్నాయి.

అమిత్ షా అనుకున్న ఫలితాలు సాధించారా?

అమిత్ షా తెలంగాణ పర్యటన కేవలం రోడ్‌షోలు, బహిరంగ సభలకే పరిమితం కాకుండా.. తెరవెనుక ఆర్థిక శక్తులు, సినీ గ్లామర్ మరియు సామాజిక సమీకరణాలను ఏకం చేసే ఒక వ్యూహాత్మక రాజకీయ ఆపరేషన్‌గా ఈ భేటీ నిలిచింది.కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన హైదరా బాద్ పర్యటన ద్వారా ఆశించిన వ్యూహాత్మక ఫలితాలను చాలా వరకు సాధించగలిగారు అని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. జాతీయ నినాదాలకు కౌంటర్ ఇవ్వడం, తెలంగాణలో కేడర్‌ను సమాయత్తం చేయడం, సామాజిక సమీకరణాలను బలోపేతం చేయడం వంటి బహుళలక్ష్యాలతో సాగిన ఈ పర్యటన క్షేత్రస్థాయిలో గట్టి ప్రభావమే చూపింది.ఢిల్లీలో విపక్షాల 'ఇండియా' కూటమి చేపట్టిన ర్యాలీకి కౌంటర్‌గా, కాంగ్రెస్ పాలిత రాష్ట్రమైన తెలంగాణ రాజధానిలోనే 'లోక్‌తంత్ర బచావో – అరాచకత హఠావో' (ప్రజాస్వామ్యాన్ని రక్షించండి – అరాచకాన్ని అం తం చేయండి) యాత్రను విజయవంతంగా నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణ వివాదంపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను తిప్పికొడుతూ, చొరబాటుదారుల అంశాన్ని తెరపైకి తెచ్చి జాతీయస్థాయిలో సరికొత్త చర్చకు తెరలేపారు.మెగాస్టార్ చిరంజీవి, రామ్ చరణ్‌లను కలవడం ద్వారా రెండు రాష్ట్రాల్లోని వారి అభిమానులతో పాటు, రాజకీయంగా అత్యంత కీలకమైన కాపు సామాజిక వర్గానికి ఒక సానుకూల సంకేతాన్ని పంపగలిగారు. ప్రముఖ పారిశ్రామికవేత్త మైహోమ్ జూపల్లి రామేశ్వరరావుతో భేటీ ద్వారా తెలంగాణ కార్పొరేట్ వర్గాలకు మరియు రియల్ ఎస్టేట్ రంగానికి కేంద్రం అండగా ఉంటుందనే భరోసా ఇచ్చారు.రాష్ట్ర నేతల మధ్య సమన్వయం పెంచడంతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లోకి ఏ విధంగా వెళ్లాలో క్షేత్రస్థాయి క్యాడర్‌కుఅమిత్ షా స్పష్టమైన రోడ్‌మ్యాప్ ఇచ్చారు.

పాదయాత్ర సక్సెస్

కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్‌లో నిర్వహించిన "లోక్‌తంత్ర బచావో – అరాచకత హఠావో" మహా పాదయాత్ర బీజేపీ శ్రేణుల్లో సంస్థాగతంగా మరియు రాజకీయంగా ఆశించిన స్థాయిలో కొత్త జోష్ నింపడంలో సఫలమైందని చెప్పవచ్చు. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీజేపీ క్యాడర్‌ను ఒక తాటిపైకి తెచ్చి, వీధుల్లో భారీ ప్రదర్శన ద్వారా పార్టీ బలాన్ని నిరూపించుకోవడంలో ఈ యాత్ర అనుకూల ఫలితాలనిచ్చింది. బషీర్‌బాగ్ (బీజేఆర్ విగ్రహం) నుండి మొజంజాహీ మార్కెట్ వరకు సాగిన ఈ పాదయాత్రకు బీజేపీ కార్యకర్తలు, మద్దతుదారులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. చాలా కాలం తర్వాత హైదరాబాద్ నడిబడ్డున ఇంత పెద్ద ఎత్తున మెగా ర్యాలీ జరగడం పార్టీ సంస్థాగత బలానికి అద్దం పట్టింది.ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, ఈవీఎంల వ్యవహారంలో కాంగ్రెస్ లేవనెత్తుతున్న ఆరోపణలను తిప్పికొట్టడమే లక్ష్యంగా ఈ యాత్ర సాగింది. ఈ వేదిక ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "ఆర్ఆర్ ట్యాక్స్" వసూలు చేస్తున్నా రంటూ అమిత్ షా చేసిన తీవ్ర విమర్శలు కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడానికి ఉపయోగపడ్డాయి. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఢీకొట్టే ఏకైక శక్తి తామేనని, బీఆర్ఎస్ ఆ పని చే యలేదని ప్రాజెక్ట్ చేయడంలో ఈ యాత్ర బీజేపీకి మైలేజ్ ఇచ్చింది.మొత్తంగా చూస్తే, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ముందు... తన ఉనికిని చాటుకోవడానికి, క్యాడర్‌ను ఎన్నికల మూడ్‌లోకి తీసుకురావడానికి బీజేపీ వేసిన ఈ పాదయాత్ర వ్యూహం ఆ పార్టీ పరంగా విజయవంతమైందనే చెప్పాలి.



22ND ANNIVERSARY
వసంతాల ఆత్మగౌరవం
2004-2026

నేటిధాత్రి®

నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక

తెలుగు వార్త పత్రిక



బుధవారం 04-11-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 190 రూ॥ 6.00



భీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

విడిపోయి దెబ్బ తిన్నారు!

కలిసినా భవిష్యత్తు లేకుండా చేసుకున్నారు!!

- కాంగ్రెస్, కమ్యూనిస్ట్ లు శత్రువులుగా మారి పార్టీలు ముంచుకున్నారు!
- కాంగ్రెస్ ను కాదనుకొని కమ్యూనిస్ట్ లు లేకుండా పోయారు!
- కమ్యూనిస్ట్ లను వద్దనుకొని కాంగ్రెస్ అధికారం దూరం చేసుకున్నారు!
- మాకేం తక్కువ అని కమ్యూనిస్ట్ లు ఎచ్చులకు పోయారు!
- ఎంత సహకరించినా కాంగ్రెస్ ను నిందిస్తూ పోయారు!
- పదే పదే కాంగ్రెస్ కు కంటిలో నలుసులా తయారయ్యారు!
- దశబ్దాలుగా వున్న అవగాహన తెంచు కున్నారు.
- పరోక్షంగా బీజేపీ ఎదిగేందుకు కమ్యూనిస్ట్ లే కారకులయ్యారు!
- ఇప్పుడు ఉనికిలో కూడా లేకుండా పోయారు!
- జనం కమ్యూనిస్ట్ లను మర్చిపోయేలా చేసుకున్నారు!
- బీజేపీ వస్తే కాంగ్రెస్ కన్నా ఎక్కువ బలపడతామని కలలు కన్నారు.
- ప్రధాని మోడీ దెబ్బకు కమ్యూనిస్ట్ లు కనపకుండా పోయారు.
- మళ్ళీ ఉనికి కోసం కాంగ్రెస్ పంచన చేరి పోయారు?
- ఈ ఆలోచనే అప్పుడే ఉంటే కమ్యూనిస్ట్ ల కథ ఇంత దూరం వచ్చేది కాదు!
- కాంగ్రెస్ కు కూడా ఈ గతి పట్టేది కాదు!
- ఇండియా కూటమి నమ్మకం లేని నిర్మాణం!
- అన్ని పార్టీ లు పరోక్షంగా కాంగ్రెస్ ను వ్యతిరేకస్తున్న పార్టీలే!
- ఆప్ పార్టీ కాంగ్రెస్ కు సఖ్యత లేదు!
- సమాజ్ వాదితో పోటీ పడే పరిస్థితి కాంగ్రెస్ కు లేదు!
- మమత బెనర్జీ కాంగ్రెస్ అంటే లెక్కే లేదు.
- ఆర్ జే డి తప్ప కాంగ్రెస్ కు పూర్తి అనుకూలంగా ఏ పార్టీ కాదు.
- డిఎంకే ను వొదిలి పెట్టినా విజయ్ కావాల్సిన సీట్లు కాంగ్రెస్ కు ఇవ్వడు.
- మహారాష్ట్ర లో ఎన్సీపీ ఎప్పుడూ గోడ మీద పిల్లే!
- జే ఎంఎం బిక్ష మీదనే కాంగ్రెస్ బతకాలి!

కాంగ్రెస్ ను సీట్ల కోసం అర్జించే కమ్యూనిస్ట్ లే కాంగ్రెస్ కు ఎంతో మేలు!

హైదరబాద్, నేటిధాత్రి:

స్వయంకృతాపరాధం ఎంతటి వారినైనా కనుమరుగు చేస్తుంది. చేజేతులా చెడగొడుతుంది. కాంగ్రెస్‌లోనూ అదే జరిగింది. ఇప్పుడున్న రాజకీయాలు ఒకప్పటి రాజకీయాలు కాదు. ఇప్పుడున్న నాయకులు ఒకప్పటి నాయకుల్లాంటి వారు కాదు. ముఖ్యంగా ప్రధాని మోడీ లాంటి నాయకుడిని ఎదుర్కొవడం అంటే ఒకప్పుడు కాకలు తీరిన నాయకులు అని పేరున్న వారు కూడా బోల్తా పడుతున్నారు. అడ్రస్ లేకుండాపోతున్నారు. ఒకప్పుడు ఒక రాష్ట్రంలో ఒక పార్టీ ఒకసారి, రెండు సార్లు గెలవడమే ఎక్కువ అనుకుంటే, గుజరాత్ లాంటి రాష్ట్రంలో బిజేపి ఏడు సార్లు గెలుస్తూ వస్తోంది. మహారాష్ట్రలో వరుసగా మూడు సార్లు గెలిచింది. ఇలా ఉత్తరాధిన అనేక రాష్ట్రాలో బిజేపి నాలుగైదు సార్లు గెలుస్తూ వస్తోంది. ఓటమి అన్నది లేకుండా విజయ పరంపర కొనసాగిస్తోంది. అలాగే కేంద్రంలోనూ ప్రధాని మోడీ నాయకత్వంలో బిజేపి వరుసగా మూడుసార్లు విజయం సాధించింది. వచ్చే ఎన్నికల్లోనూ గెలవాలని చూస్తోంది. ఇలాంటి పరిస్థితి బిజేపి వచ్చింది కాదు. కాంగ్రెస్ చేసుకున్న స్వయం కృతాపరాధం మూలంగా వచ్చింది. 2004లో అదికారంలోకి వచ్చిన బిజేపి 2009లో ఓడిపోయింది. ఇక ఆ పార్టీ లేచే పరిస్థితి లేదని అందరూ అనుకున్నారు. కాని 2014కు ముందు మోడీ వచ్చారు. తిరుగులేని శక్తిగా బిజేపిని మార్చారు. 2004లో అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ (యూపిఏ) ప్రధానిగా రాహుల్ గాంధీని చేస్తే బాగుండేది. ఆ సమయంలో సోనియా ప్రధాని కావాలని అనుకోవడం, బిజేపి అభ్యంతర పెట్టడంతో ఆగిపోయింది. దాంతో ప్రదానిగా మన్మోహన్ సింగ్ అయ్యారు. 2009లో కూడాయూపిఏ అదికారంలోకి వచ్చింది. ఆ సమయంలోనైన రాహుల్ గాంధీని ప్రదాని చేస్తే పరిస్థితి మరో రకంగా వుండేది. కాని రాహుల్‌ను ప్రధాని చేయలేదు. ఇక అంతే కాంగ్రెస్ రాజకీయం అధపాతాలానికి పోయినంత పనైంది. 2014లో, 2019లో రెండు ఎన్నికల్లో కనీసం కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. 2024ఎన్నికల్లో 99 సీట్లు కాంగ్రెస్‌కు వచ్చినా రాహుల్‌ను బలమైన ప్రతిపక్ష నాయకుడుగా ఇండియా కూటమి నాయకులే గుర్తించడం లేదు. స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి కేంద్రంలో బలంగా వున్న పార్టీలుగా కాంగ్రెస్, కమ్యూనిస్టులు, జనతా దళ్ నాయకులను చెప్పుకునే వారు. కాంగ్రెస్ పార్టీ గెలుస్తూ వచ్చేది. ఒక దశ వచ్చే సరికి కాంగ్రెస్ కమ్యూనిస్టులు కలిసి రాజకీయం చేసేవారు. అంత వరకు అటు కాంగ్రెస్, ఇటు కమ్యూనిస్టులు బలంగానే వున్నారు. కమ్యూనిస్టులను పక్కన పెట్టడంతో కాంగ్రెస్ తన కొంప తానే ముంచుకున్నట్లైంది. కమ్యూనిస్టులు కాంగ్రెస్‌ను కాదని వాళ్ల కొరివిని వాళ్లే పెట్టుకున్నారు. పైగా కమ్యూనిట్లు 1964లో రెండుగా విడిపోయిన వాళ్ల చితిని వాళ్లే పేర్చుకున్నారు. అయినా కాంగ్రెస్‌తో అంట కాగడంతో ఎంతో కొంత బలంగానే వుంటూ వచ్చారు. ఎప్పుడైతే కమ్యూనిస్టులు అతి వాదులు పెరిగి, కమ్యూనిజం వైపు వెళ్లారో వాళ్ల ప్రభావం ఇతర కమ్యూనిస్టుల మీద పడింది. ఎర్ర జెండా అంటేనే రాజకీయ పార్టీలు అనుమానంగా చూస్తూ వచ్చాయి. అశాంతికి ఎర్ర జెండాలే మూలన్న అభిప్రాయానికి కాంగ్రెస్ రాక తప్పలేదు. కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ , కమ్యూనిస్టులు బద్ద శత్రువులౌతూ వచ్చారు. ఎన్నికల ముందు పొత్తులు, ఎన్నికలు అయిపోయిన తర్వాత ఎత్తులతో రాజకీయాలు చేసుకుంటూ వచ్చారు. 1982లో బిజేపి పుట్టిన తర్వాత ఆ పార్టీకి దగ్గరవ్వాలని కమ్యూనిస్టులు చూశారు. కాని కొన్ని బావజాలాలు కుదరలేదు. హిందుత్వ వాదనలు కమ్యూనిస్టులు సమర్ధించలేదు. దాంతో మళ్లీ కాంగ్రెస్ వైపు చూశారు. అయినా కలిసి మనస్ఫూర్తిగా సాగలేకపోయే వారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా గుడ్డిగా వ్యతిరేకించేవారు. అలజడి సృష్టించేవారు. ఉద్యమాలు చేసేవారు. రోడ్డెక్కి ధర్నాలు చేసేవారు. ప్రభుత్వాల మెడలు వంచుతున్నామని చెప్పి, కాంగ్రెస్‌ను పరోక్షంగా ప్రజలకు దూరం చేశారు. ఆ స్థానంలోకి కమ్యూనిస్టులు రాలేకపోయరు. వామపక్షాలుగా విడిపోయి, కమ్యూనిస్టులు చెట్టుకొకరు పుట్టకొకరు తయారయ్యారు. ఐకమత్యమే మహా బలమని మాటల్లో చెప్పి, కమ్యూనిస్టులు మాత్రం సొంత కంపట్లు పెట్టుకున్నారు. ఆ పార్టీలే తమ పుట్టిని తాము ముంచుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు సమానత్వం, సమ సమానత్వం అంటూ లెక్కలు చెప్పి ఎర్రజెండాలు నోరు తెరిచేందుకు కూడా స్థానం లేకుండాపోయింది. గత పన్నెండేళ్లుగా ఎక్కడ వున్నాయో కూడా తెలియకుండాపోయాయి. ఒకప్పుడు పెట్రోల్ ధరలు పావలా పెరిగినా పంచాయితీ చేసేవారు. బండ్లకు పిలుపునిచ్చేవారు. ధర్నాలు చేసేవారు. ధరలు ఉపసంహరించుకునే దాకా పోరాటం చేసే వారు. కాని బిజేపి పాలనలో నోరు తెరవాలంటే కూడా కమ్యూనిస్టులు భయపడుతున్నారు. ఎక్కడ తమ మీద కూడా నక్సలైట్ల ముద్ర వేస్తారో లేదా, హిందూ వ్యతిరేకులు అంటూ హెచ్చరిస్తారో అనే భయంతో కమ్యూనిస్టులు వణికిపోతున్నారు. ఒకప్పుడు రాజకీయపార్టీలను వణికించిన కమ్యూనిస్టులు నోరుతెరవాలంటే కూడా ధైర్యం చేయడం లేదు. పెరిగిన ధరల మీద మాట్లాడేందుకు ధైర్యం చేయడం లేదు. అలా తయారైన కమ్యూనిస్టులకు కాక్‌రోచ్‌ల ఆగమనం మళ్లీ జెండాలు పట్టుకునే పరిస్థితి వచ్చింది. ఎందుకంటే ఒకప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాల మీద పదే పదే కాళ్లలో కట్టెలు పెట్టినట్లు అడ్డంకులు సృష్టించేవారు. కమ్యూనిస్టుల సూచనలు సలహాలు కాంగ్రెస్‌వింటూ వస్తున్నా ఎదిరించేవారు. కాంగ్రెస్ మూలంగా బలపడిన కమ్యూనిస్టులు మాకేం తక్కువ అనే దశకు చేరుకొని నిండా తమను తాము ముంచుకున్నారు. ఎంతో సహకరించిన కాంగ్రెస్‌ను కాదనుకొని కనుమరుగై పోయారు. దశాబ్దాల పాటు సాగిన రాజకీయ అవగాహన వదలుకున్నారు. పొత్తులు తెంచుకొని శత్రువులయ్యారు. చేజేతులా కొంత కాంగ్రెస్ చేసుకుంటే, తెలిసి తెలిసి కమ్యూనిస్టులు జనం మర్చిపోయేలా చేసుకున్నారు. ఉనికికే ప్రమాదం తెచ్చుకున్నారు. కాంగ్రెస్‌ను మించి బిజేపి ఎదిగితే తమకు బలంగా మారుతామని అనుకున్నారు. ప్రజలు బిజేపి హిందూ బావజాలాన్ని వ్యతిరేకిస్తారని కమ్యూనిస్టులు కలలుగన్నారు. కమ్యూనిస్టులను జనమే పక్కన పెట్టేస్తారని ఊహించలేదు. ఇప్పటికైనా అటుకాంగ్రెస్‌కు, ఇటు కమ్యూనిస్టులకు మించి పోయిందేమీ లేదు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి రాజకీయం మొదలు పెడితే మళ్లీ పూర్వపు రోజులు రావొచ్చు. కాంగ్రెస్ పార్టీ ఇతర ప్రాంతీయ పార్టీల మీద ఆధారపడడం మానుకోవాలి. డిల్లీలో వున్న ఆప్ కాంగ్రెస్‌కు ఆది నుంచి శత్రువే . కాంగ్రెస్‌ను ఓడించే ఆప్ డిల్లీలో అధికారంలోకి వచ్చింది. ఇండియా కూటమిలో కాంగ్రెస్, ఆప్‌లు వున్నా , ఎన్నికల పొత్తులో ఎప్పుడూ కిరికిరిలే వుంటున్నాయి. ఆ మధ్య జరిగిన హర్యానా ఎన్నికల్లో కలిసి సాగితే బిజేపి ఓడిపోయేది. మూడోసారి బిజేపి గెలిచే అవకాశం లేకుండాపోయేది. కాని సరిగ్గా ఎన్నికల ముందు కాంగ్రెస్, ఆప్‌ల మధ్య పొత్తులు కుదరలేదు. విడివిడిగా పోటీ చేశారు. ఓడిపోయారు. చేజేతులా కూటమికి బీటలు తెచ్చుకున్నారు. పంజాబ్‌లోనూ అదే జరిగింది. ఆప్‌ను ఓడించి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇలా ఆప్ మీద ఆధారపడి కాంగ్రెస్ ఓడిపోతూ వస్తోంది. అలాగే ఉత్తర ప్రదేశ్ రాజకీయాల్లోనూ కాంగ్రెస్‌పరిస్థితి ఎస్పీ ఎలా చెబితే అలా వినాల్సివ స్తోంది. ఎస్పీ ఎన్నిసీట్లు ఇస్తే అన్నే తీసుకోవాలి. అలాంటి పరిస్థితి కాంగ్రెస్ ఎందుకు తెచ్చుకున్నది? ఇలా దేశంలోని అనేక రాష్ట్రాలలోనూ కాంగ్రెస్ ఇదే పరిస్థితిలో వుంది. అలా కాకుండా కేవలం కమ్యూనిస్టులతో కలిసి సాగేందుకు కాంగ్రెస్ సిద్దపడితే పలితాలు వేరేలా వుంటాయి. ఎందుకంటే కాంగ్రెస్ కమ్యూనిస్టులు కలిసి సాగినంత కాలం ఇతర ఇన్ని పార్టీలు లేవు. ఇన్ని పార్టీతో సావాసం చేసుకుంటూ పోతుంటే కాంగ్రెస్ కాలగర్భంలో కలిసిపోతోంది. వచ్చే 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాలేకపోతే ఇక ఆ పార్టీ మనుగడ కష్టమే. జాతీయ స్థాయిలో ప్రాంతీయపార్టీకి కాంగ్రెస్ పరిమితమే! వచ్చే ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో పొత్తులపై కాంగ్రెస్ కాంప్రమైజ్ రాజకీయాలు చేస్తేతప్ప వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఉనికి చాటుకుంటుంది? లేకుంటే నాలుగోసారి కూడా ప్రతిపక్షానికే పరిమితమౌతుంది??



నిర్భయమైన కార్పు నిజదర్శనం

నేటిధాత్రి®

22ND ANNIVERSARY వసంతాల అక్షరోద్యమం 2004-2026

తెలుగు వార్త పత్రిక



బుధవారం 04-11-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 190 రూ॥ 6.00

22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నిర్భయమైన కార్పు నిజదర్శనం

నేటిధాత్రి®

22ND ANNIVERSARY

22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ ,
తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ **"22 వ వసంతం"** లోకి దిగ్విజయంగా
అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ ,
సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని
మనస్ఫూర్తిగా కోరుకుంటూ....**



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03

Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

Amit Shah's visit stirs up Telangana politics



- Home Minister injects enthusiasm into BJP ranks with a 'padyatra'
- Strategic meetings with Chiranjeevi and Ram Charan
- What lies behind the courtesy call on My Home's Rameswar Rao?
- Social dimensions underlying the meetings
- No official engagement with the BRS
- Possibility of behind-the-scenes cooperation
- Amit Shah achieves desired outcomes from his Hyderabad visit
- Providing direction to the BJP leadership
- A visit that breathes life into a stagnant political landscape













NetiDhathri, Hyderabad :
Union Home Minister Amit Shah's visit to Hyderabad (November 2, 2026) has undoubtedly stirred up the political scene in Telangana. The visit was aimed at countering the opposition's 'Vote Bachao - Desh Bachao' (Save the Vote - Save the Nation) protest in Delhi, while simultaneously highlighting the failures of the Congress government in the state. Upon his arrival in Hyderabad, Amit Shah visited the Bhagyala kshmi Temple near Charminar in the Old City and offered special prayers. Subsequently, he participated in a massive *padyatra*—themed 'Loktantra Bachao - Arachakata Hatao' (Save Democracy - End Anarchy)—which proceeded from the statue of Babu Jagjivan Ram in Bashirbagh to the Mozamjahi (MJ) Market. Union Ministers G. Kishan Reddy and Bandi Sanjay Kumar, Telangana BJP President N. Ramchander Rao, and MPs Eatala Rajender and Dharmapuri Arvind, among others, participated in this rally. Amit Shah held a luncheon meeting with prominent figures at the ITC Kakatiya Hotel in Begumpet. During this meeting, Megastar Chiranjeevi and Global Star Ram Charan met with him as a courtesy call. Chiranjeevi brought to the Union Minister's attention critical issues plaguing the film industry, such as the misuse of Artificial Intelligence, deepfakes, and morphing. He specifically urged for the introduction of stringent laws to curb the misuse of these technologies, which compromise the dignity of female actors. Amit Shah responded positively, assuring that the matter would be examined immediately and that strict action would be taken; he entrusted the responsibility of coordinating this effort to Union Minister G. Kishan Reddy. Additionally, Jupally Rameswara Rao, head of the My Home Group, also met with Amit Shah as a courtesy call. At the conclusion of the tour, during a massive public meeting held near MJ Market, Amit Shah launched a fierce political attack against the Congress party, Rahul Gandhi, and Chief Minister Revanth Reddy. It was alleged that the Congress party has turned Telangana into its "ATM," and that an "RR Tax" (Rahul-Revanth Tax) is being collected here for Rahul Gandhi in Delhi. It was further stated that among the 13 million (1.3 crore) people removed from the electoral rolls, 3 million (30 lakh) were infiltrators, and that there would be no backing down in the effort to root out such infiltrators. A challenge was issued to Rahul Gandhi—from the platform in Hyderabad—to engage in a debate regarding EVMs and other related issues. It was asserted with confidence that only the BJP can halt the corruption of the Congress, and that a BJP government is certain to come to power in Telangana. The success of this visit and the *padyatra* (foot march) has infused a new sense of enthusiasm among the BJP cadre in Telangana. Amit Shah directed the state leadership to set aside internal differences and work in coordination to further strengthen the party in the state. In his speech, Amit Shah focused his criticism exclusively on the Congress, while noticeably toning down his attacks on the BRS—the primary opposition party—which has sparked a fresh round of discussion among political analysts. Speculation has begun in political circles as to whether this might signal shift in the future political equations between the BJP and the BRS.

Political Discourse on Alliances

In Telangana politics, the prospect of an alliance between the BJP and the BRS has always been a subject of keen interest. Despite various speculations by analysts—especially surrounding the visits of Union Home Minister Amit Shah—the top leadership of both parties has consistently dismissed such rumors. BRS Working President KTR has clarified that his party will not enter into an alliance with the BJP for the 2028 Telangana Assembly elections. He pointed out that throughout their 26-year political journey, they have never once aligned with the BJP, having contested the 2014, 2018, and 2023 elections independently. BRS circles emphasize that the two parties are ideologically poles apart, making any form of partnership impossible. Union Minister G. Kishan Reddy has also made it clear that the BJP will not form an alliance with the BRS in Telangana; he stated that even if the BRS were to propose such an arrangement, the BJP would not be interested, preferring instead to fight the political battle on its own. Currently, both the BJP and the BRS are independently targeting the ruling Congress government. Whenever the intensity of their mutual criticism wanes, speculation regarding a potential alliance resurfaces in political circles. However, on the ground, both parties are actively striving to prove that they—and not the other—are the true alternative to the Congress. A denial might actually mean an **affirmation...**

In politics, when leaders vehemently deny something, it is natural for suspicions to arise that, behind the scenes, a different strategy is at play. When examining the possibility of an alliance between the BJP and the BRS in Telangana, various analyses emerge—factoring in the political survival of both parties, their ideological constraints, and the realities on the ground. There are conflicting opinions on whether such an alliance will ever materialize or if it is merely a matter of speculation. Currently, the Congress party is in power in the state, and both the BJP and the BRS share an immediate goal: to defeat the Congress. One argument suggests that an understanding between the two might be necessary to prevent a split in the vote. In the past, there have been instances where the BRS (then TRS) indirectly supported the central government during the passage of key bills in Parliament. Given the political adage that there are no permanent enemies or permanent friends, discussions often circulate within political circles that the prevailing equations could shift by the time elections arrive.

Challenges Facing an Alliance

For the BRS, the minority vote bank is crucial; an alliance with the BJP risks the complete loss of these traditional votes. Furthermore, as a party born out of the 'Telangana sentiment,' the BRS is unwilling to sacrifice its independent identity by aligning with a national party like the BJP. The BRS believes that its defeat in the previous elections was partly due to the Congress party's campaign narrative that "the BJP and BRS are one and the same." Entering into a formal alliance now would effectively validate that claim. On the other hand, the BJP—which campaigns on issues such as the abolition of reservations for Muslims—fears that an alliance with the BRS would dilute its core Hindutva ideology. The BJP views itself as the primary alternative to the Congress in Telangana; aligning with the BRS would mean inheriting the baggage of the latter's past mistakes. Moreover, given the BJP's stated commitment to fighting corruption, joining hands with the BRS would severely damage its credibility among both its own cadre and the general public. In summary, it is highly unlikely that these two parties will form an open, formal alliance by the 2028 elections. However, one cannot rule out the possibility of internal understandings or indirect strategic arrangements in certain constituencies—aimed at preventing the fragmentation of the anti-Congress vote. Nevertheless, analysts suggest that the denials issued by the leadership carry some weight, as an overt alliance would almost certainly alienate the traditional voter bases of both parties.

Behind the meeting with Chiranjeevi and Ram Charan...

Political analysts believe that the meeting between Union Home Minister Amit Shah—during his visit to Hyderabad—and Megastar Chiranjeevi and Ram Charan involves more than just a cultural connection; it carries strategic political implications and social equations. Although top BJP leaders have dismissed it as a routine "meeting with prominent personalities," there are clear underlying strategies at play. Pawan Kalyan, Chiranjeevi's younger brother, currently serves as the Deputy Chief Minister of Andhra Pradesh and is a crucial partner within the NDA alliance. By honoring Chiranjeevi and Ram Charan in Hyderabad, the BJP has signaled its regard for the 'Mega' family and their vast fan base, which helps to emotionally strengthen the alliance across both Telugu states. In these states—particularly in Andhra Pradesh and certain border districts of Telangana—the votes of the Kapu community are highly significant. Since the Chiranjeevi family is considered an icon for this community, a meeting with a top leader like Amit Shah is likely to foster a positive perception of the BJP among voters from this group. Furthermore, Ram Charan, who gained international recognition through the film RRR, enjoys an immense following among the youth. Engaging with stars of such stature is an effective way to connect with the younger generation and cinema enthusiasts, transcending the realm of pure politics. This generated significant buzz on social media, further amplifying the publicity surrounding the BJP and Amit Shah's visit. During the meeting, discussions were held on contemporary technological challenges—such as the misuse of artificial intelligence and the emergence of 'deepfakes'—which have become a growing concern for the film industry. Amit Shah responded positively, assuring that the central government would take immediate and stringent action. This gesture signaled to the public that the BJP is committed not only to political matters but also to the digital security of industries and the protection of artists' rights. Analysts view this as a dual-pronged strategy employed by the BJP's top leadership: by engaging with the 'Mega' family—much like his previous meetings with Junior NTR and Nithiin during earlier visits to Hyderabad—Amit Shah has managed to leverage the glamour of the film industry while simultaneously working behind the scenes to shift regional and social dynamics in the party's favour.



With My Home Rameswara Rao...

During a visit to Hyderabad, Jupally Rameswara Rao—head of the My Home Group and a prominent industrialist—held a courtesy meeting with Union Home Minister Amit Shah during a special lunch gathering at the ITC Kakatiya Hotel in Begumpet. Although officially described as a courtesy call, analysts believe that this meeting with one of the most influential figures in Telangana's social and economic landscape carries significant political and strategic weight. As part of its strategy to further strengthen the party in Telangana, the BJP is seeking to garner support not just from political circles, but also from key forces capable of influencing the state's economic and industrial sectors. Observers suggest that by meeting with the head of the My Home Group—who possesses an extensive network across sectors like real estate, cement, and media—the BJP has aimed to provide a clear sense of reassurance to the corporate community. Jupally Rameswar Rao represents a prominent social group from the undivided Mahabubnagar (Palamuru) district. It appears that the BJP's underlying intent is to leverage his strong influence and connections—both industrial and social—within southern Telangana for future political gains. Beyond his role as a businessman, Jupally Rameswar Rao has played a pivotal part in spiritual and service-oriented initiatives, most notably in the development of the 'Statue of Equality' (dedicated to Sri Ramanujacharya) project in Muchintal. In the past, he worked closely with leaders such as Prime Minister Narendra Modi and Amit Shah when they visited this center. It is believed that this meeting, building upon existing long-standing acquaintances, will help further strengthen the ties between the national leadership and local economic stakeholders. At a time when there is ongoing discussion about the Congress-led state government adopting a stringent stance toward industrialists and the real estate sector, the visit of the Union Home Minister—and his direct interaction with prominent local industrialists—carries significant weight. Political circles suggest that this meeting serves as an implicit assurance that the central government and the BJP remain committed to fostering industrial growth and safeguarding the interests of the local business community.

Did Amit Shah achieve his intended results?

Amit Shah's visit to Telangana was more than just a series of roadshows and public meetings; it functioned as a strategic political operation that brought together financial backers, the glamour of the film industry, and various social equations. Political analysts believe that Union Home Minister Amit Shah largely succeeded in achieving the strategic objectives he had set for his Hyderabad visit. The tour, which aimed to counter national-level narratives, mobilize the party cadre in Telangana, and strengthen social alliances, made a significant impact on the ground. As a counter to the rally organized by the opposition 'INDIA' alliance in Delhi, Shah successfully spearheaded the 'Loktantra Bachao - Arachakata Hatao' (Save Democracy - End Anarchy) campaign in the capital of Congress-ruled Telangana. He effectively rebutted Congress's criticisms regarding the revision of electoral rolls and brought the issue of infiltrators to the forefront, sparking a fresh, national-level debate. Furthermore, by meeting with Megastar Chiranjeevi and Ram Charan, he was able to send a positive signal not only to their vast fan base across both states but also to the politically crucial Kapu community. Through a meeting with prominent industrialist Jupally Rameswara Rao of the My Home Group, the Centre conveyed its support to the corporate sector and the real estate industry in Telangana. Furthermore, Amit Shah provided a clear roadmap to the grassroots-level cadre on how to effectively communicate the failures of the Congress government to the public, while also emphasizing the need for better coordination among state-level leaders.

Success of the Padayatra

The "Loktantra Bachao - Arachakata Hatavo" (Save Democracy - Remove Anarchy) mega padayatra, held in Hyderabad and featuring Union Home Minister Amit Shah, succeeded in infusing a fresh sense of enthusiasm—both organizationally and politically—among the BJP ranks. The march proved particularly effective in uniting the BJP cadre within the Greater Hyderabad area and demonstrating the party's strength through a massive public display. A large number of BJP workers and supporters turned out for the padayatra, which proceeded from Bashheerbagh (near the BJR statue) to Mozamjahi Market. The scale of this mega-rally in the heart of Hyderabad served as a clear reflection of the party's organizational vigor. The event was aimed at countering allegations raised by the Congress party regarding the special revision of electoral rolls and issues concerning EVMs. Furthermore, Amit Shah's sharp criticism—specifically his allegation that Chief Minister Revanth Reddy is collecting an "RR Tax"—effectively brought the failures of the Congress government to the public's attention. This padyatra (foot march) has provided a boost to the BJP by projecting it as the only force in the state capable of taking on the Congress—a role that the BRS has failed to fulfill. Overall, the BJP's strategy of organizing this padyatra can be considered a success; it has effectively asserted the party's presence and energized its cadre, preparing them for the upcoming local body and graduate MLC elections.

కేటీఆర్‌తో రెడ్ క్రాస్ సొసైటీ నూతన పాలకవర్గం భేటీ



- హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ లో భేటీ
- వరంగల్ జిల్లా సేవా కార్యక్రమాలపై చర్చ

వరంగల్,నేటిధాత్రి:

వరంగల్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి నూతనంగా ఎన్నికైన జిల్లా పాలకవర్గ ప్రతినిధులు మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో రెడ్ క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా నూతన ఉపాధ్యక్షులు శానబోయిన రాజకుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు నాడెం శాంతి కుమార్, జిల్లా ఎంసీ సభ్యులు మోతే తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు సామాజిక, సేవా కార్యక్రమాలను కేటీఆర్‌కు వివరించారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలు, తలసేమియా బాధితులకు అందిస్తున్న ఉచిత వైద్యం, అత్యవసర రక్త సరఫరా, సంస్థ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం నాడెం శాంతి కుమార్ మాట్లాడుతూ… మానవతా విలువలకు పెద్దపీట వేస్తూ, ప్రజాసేవే పరమావధిగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని వరంగల్ జిల్లాలో మరిన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు నూతన కమిటీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు నందిని ఎంపిక



వర్ధన్నపేట,నేటిధాత్రి:

మండలంలోని ల్యాబర్తి గ్రామానికి చెందిన విద్యార్థిని మంద నందిని రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. ప్రస్తుతం తెలంగాణ సాంఘిక సంక్షేమ (బాలికల) చింత కుంట గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న నందిని, ల్యాబర్తి పాఠశాల పూర్వ విద్యార్థిని. ఈ నెల అక్టోబరు 30న సుల్తానాబాద్‌లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్–17 పాఠశాలల క్రీడోత్సవాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ ఘనత సాధించిందని ల్యాబర్తి హెచ్ఎం లింగం శైలజ, వ్యాయామ ఉపాధ్యాయుడు జలగం రఘువీర్ తెలిపారు. ఈ నెల 5, 6, 7 తేదీలలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో నందిని పాల్గొననుంది. కాగా, ఈమె గతంలో కూడా రెండుసార్లు రాష్ట్రస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించింది. రాష్ట్రస్థాయికి ఎంపికైన నందినిని హెచ్ఎం శైలజ, సర్పంచ్ మన్నూరు శారద, ఉప సర్పంచ్ సంకినేని గంగరాజు, ‘అమ్మ ఆదర్శ కమిటీ’ చైర్మన్ పబ్బోజు సునీత, గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఏ. లక్ష్మి, పీడీ సుష్మా, కోచ్ బి.సతీష్,వ్యాయామ ఉపాధ్యాయులు,గ్రామస్థులు అభినందించారు.

ఎన్ హెచ్ఎం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

- 22వ రోజు ఎన్ హెచ్ఎం ఉద్యోగుల సమ్మె
- 90 సబ్ సెంటర్లలో వైద్య సేవలు నిలిచిపోవడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు



భూపాలపల్లి, నేటిధాత్రి:

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎన్ హెచ్ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరసన కార్యక్రమం 22వ రోజుకు చేరుకుంది. జిల్లాలోని సుమారు 90 సబ్ సెంటర్లలో వైద్య సేవలు నిలిచిపోవడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు వైద్య సేవలు అందక అవస్థలు పడుతున్నారు. గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ప్రాథమిక వైద్య సేవలకు అంతరాయం కలగడం ఆందోళనకరమైన విషయం. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలంటే ఎన్ హెచ్ఎం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఎన్ హెచ్ఎం జేఏసీ డిమాండ్ చేస్తోంది.

ఎన్ హెచ్ఎం జేఏసీ కి సంఘీభావం తెలిపిన సిఐటియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరి రమేష్ పూర్తి సంఘీభావం తెలియజేయడం జరిగింది. రమేష్ మాట్లాడుతూ ఎన్హెచ్ఎం ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ఎం జేఏసీ జిల్లా అధ్యక్షులు బడితల రమేష్, ప్రధాన కార్యదర్శి మధు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్, ఉపాధ్యక్షులు రఘురాం, అడ్వైజర్స్ శ్రీనివాస్, ప్రభాకర్, డిస్టిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్, జగదీష్, మీడియా ఇంచార్జ్ రాజు. విజయ్ బాలకృష్ణ, కృష్ణవేణి, పార్వతి మరియు ఏఎన్ఎం స్టాఫ్ నర్స్, ఫార్మసీ ఆఫీసర్స్ కాంటినెంట్ వర్కర్స్ పాల్గొన్నారు..

అధిక ధరలకు బియ్యం విక్రయిస్తే కఠిన చర్యలు

- ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలి
- సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు,విద్యాసంస్థల నిర్వహణపై ప్రత్యేక దృష్టి : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల,నేటి ధాత్రి:

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి బియ్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని అందుబాటు ధరల్లో విక్రయించేందుకు వ్యాపారులు సహకరించాలని సూచించారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలోని మెయిన్ రోడ్డులో శ్రీనాథ్ ట్రేడర్స్ నూతనంగా ఏర్పాటు చేసిన బియ్యం విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బియ్యం వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత గరిష్ట ధరలకు మించి విక్రయాలు జరపకూడదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. బీపీటీ, హెచ్ఎంటీ తదితర రకాల బియ్యాన్ని ప్రభుత్వ నిర్ణీత ధరలకు అందించేందుకు గజానన్ ఇండస్ట్రీస్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఎల్‌నినో ప్రభావంతో మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో వ్యాపారులు మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రభుత్వ నిర్ణీత ధరలకు విక్రయాలు జరిగేలా రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల అధికారులతో ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తనిఖీలకు వచ్చే అధికారులకు వ్యాపారులు సహకరించాలని సూచించారు. విక్రయ కేంద్రంలో 26 కిలోల ప్రీమియం నాణ్యత గల బీపీటీ రా రైస్ బస్తాను రూ. 1,430కు, హెచ్ఎంటీ స్టీమ్ రకం బియ్యం బస్తాను రూ. 1,898కు విక్రయించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

మంచిర్యాల పట్టణంలోని చున్నంబట్టివాడ సమీపంలో నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య,పౌష్టికాహారం అందించాలి



జైపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర విద్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. తరగతి గదులు, వంటశాలను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను తనిఖీ చేశారు. నిర్ణీత మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని సూచించారు.

ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి సమయపాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలని ఆదేశించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాలను పరిశీలించారు. విద్యార్థినులకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. ఇంటర్మీడియట్ ఎంపీసీ విద్యార్థులకు గణిత బోధన జరుగుతున్న తీరును పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలను తెలుసుకున్నారు. విద్యార్థినులకు మంజూరైన పడకలు, పరుపులను పరిశీలించి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

చెన్నూరు మున్సిపాలిటీలో అమృత్ 2.0 పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చెన్నూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు సమయానికి విధులకు హాజరుకావాలని, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. చెన్నూరులోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులను పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వంటశాలను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థినులకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు 125 రోజుల పని కల్పించాలి

ఫీడర్ కాలువ పూడికతీత పనులను పరిశీలించిన డీఆర్డీఓ బాలకృష్ణ



మొగుళ్లపల్లి, నేటిధాత్రి:

కూలీ కుటుంబాలకు 125 రోజుల పని దినాలు కల్పించాలని డీఆర్డీఓ బాలకృష్ణ అధికారులను ఆదేశించారు. మొగుళ్లపల్లి మండలంలోని ఇస్సిపేట, ముల్కలపల్లి గ్రామాల్లో వీబీ–జీ రామ్ జీ పథకం కింద చేపట్టిన ఫీడర్ కాలువల పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. పనులకు హాజరైన కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో గ్రామాల్లో వీబీ–జీ రామ్ జీ నిధులను కూలీల సమర్థవంతంగా వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. భూగర్భ జలాల పెంపునకు దోహదపడేలా జలసిరి కార్యక్రమం కింద చేపట్టాల్సిన పనులను గ్రామాల్లో గుర్తించి అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి కూలీ కుటుంబానికి 125 రోజుల ఉపాధి కల్పించేలా ప్రణాళిక రూపొందించాలని స్పష్టం చేశారు.

అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించి ఉపాధి పనుల పురోగతిపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేందర్, సర్పంచులు యార ముకుంద రెడ్డి, గాదం శ్రీవాణి, ఏపీఓ మాధవి, ఈసీ రాము, టీఏ నిరంజన్, పంచాయతీ కార్యదర్శులు దివ్య, శరత్, ఫీల్డ్ అసిస్టెంట్లు అజయ్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం



రామడుగు, నేటిధాత్రి:

ఒక మనిషి మరణం ఒక కుటుంబానికి తీరని లోటు అలాంటి సమయంలో ఆకుటుంబానికి అండగా నిలవడం సమాజంగా మనందరి బాధ్యత. రుద్రారం గ్రామానికి చెందిన నెల్ల పెద్ద శ్రీను మరణించడంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. నిరుపేద కుటుంబం కావడంతో, కనీసం అంత్యక్రియలు నిర్వహించడానికి కూడా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసి వలువురు మానవతావాదులు స్పందించారు. ఈదయనీయ పరిస్థితిని గుర్తించిన రుద్రారం మాజీ ఎంపీటీసీ గుర్రం దేవిక రాజశేఖర్ మానవతా దృక్పథంతో ముందుకొచ్చి, దాతల సహకారంతో యాభై వేల ఆర్థిక సహాయాన్ని సేకరించారు. ఈకార్యక్రమంలో రుద్రారం గ్రామ సర్పంచ్ భీమ యశోద ఈశ్వర్, ఉపసర్పంచ్ పర్షరాములు, మాజీ ఉప సర్పంచ్ రంగ గోపాల్ మరియు వార్డు సభ్యులు సైతం తమవంతు సహకారాన్ని అందించి ఈమంచి కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. గ్రామంలోని పలువురు దాతలు అందించిన విరాళాలతో సేకరించిన యాభైవేల నగదును కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

మనిషి సంపాదించే ఆస్తులు, అంతస్తుల కంటే ఆపదలో ఉన్న మరో మనిషికి అందించే సహాయమే ఎంతో విలువైనది. ఒక కుటుంబం కన్నీటిలో ఉన్నప్పుడు వారికి ఓదార్పునివ్వడం, కష్టకాలంలో ఆర్థికంగా చేయూతనివ్వడం నిజమైన మానవత్వం. ఈకార్యక్రమం సమాజంలో ఐక్యతకు, పరస్పర సహకారానికి ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుందని, ఈఆపద సమయంలో స్పందించి కుటుంబానికి అండగా నిలిచిన గుర్రం దేవిక రాజశేఖర్, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మరియు విరాళాలు అందించిన ప్రతి దాతకు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

పటాన్‌చెరు సర్కిల్‌లో స్వచ్ఛ ఆటో కార్మికుల భారీ ర్యాలీ

ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా 200 ఆటోలతో నిరసన ప్రదర్శన – డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం



నేటిధాత్రి, పాటన్‌చేరు:

పటాన్‌చెరు సర్కిల్ 46 పరిధిలో స్వచ్ఛ ఆటో కార్మికులు సుమారు 200 ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రైవేటీకరణ విధానాల వల్ల స్వచ్ఛ ఆటో కార్మికుల జీవనోపాధి దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతోందని నిరసన వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ ర్యాలీ పటాన్‌చెరు ప్రెసిడెంట్ సంజీవన్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ స్వచ్ఛ ఆటో టిప్పర్ గౌరవ అధ్యక్షులు వి.వి. రావు గారు, తెలంగాణ స్టేట్ స్వచ్ఛ ఆటో టిప్పర్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఎత్తరి గోపి గారు, సీఎంసీ చైర్మన్ మిట్ట సత్యారెడ్డి గారు, అల్వాల్ ప్రెసిడెంట్ అల్వాల్ శీను హాజరయ్యారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వచ్ఛ ఆటో కార్మికుల హక్కులు, ఉపాధి మరియు భవిష్యత్తు కోసం ప్రతి కార్మికుడు ఐకమత్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రైవేటీకరణ విధానాల వల్ల కార్మికులకు అన్యాయం జరగకుండా అందరూ సంఘటితంగా పోరాటానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. అనంతరం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పటాన్‌చెరు డిప్యూటీ కమిషనర్ గారికి వినతిపత్రం అందజేశారు.

ఫీజు చెల్లించలేదని విద్యార్థికి బస్సు నిరాకరణ



- పాఠశాల యాజమాన్యం దురుసు ప్రవర్తనపై తల్లి ఆవేదన
- పరకాల బస్టాండ్ కూడలి వద్ద నిరసన

పరకాల, నేటిధాత్రి:

ప్రైవేట్ పాఠశాలల ఫీజుల వసూళ్ల వ్యవహారం తల్లిదండ్రులకు ఇబ్బందిగా మారుతోంది. ఫీజు చెల్లింపులో ఆలస్యం కావడంతో విద్యార్థిని పాఠశాల బస్సు ఎక్కనివ్వకుండా అడ్డుకున్నారని, ఫీజు చెల్లించేందుకు వెళ్లిన తన పట్ల యాజమాన్యం దురుసుగా వ్యవహరించిందని ఓ తల్లి నిరసనకు దిగింది. ఈ ఘటన హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో చోటుచేసుకుంది. పరకాలలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఎం.డి.అయాన్ ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. ఫీజు చెల్లించడంలో ఆలస్యం కావడంతో మంగళవారం విద్యార్థిని స్కూల్ బస్సు ఎక్కనివ్వలేదని తల్లి రజియా తెలిపింది. దీంతో ఫీజు చెల్లించేందుకు పాఠశాలకు వెళ్లగా, అక్కడ యాజమాన్యం తనతో దురుసుగా ప్రవర్తించిందని ఆరోపించింది. యాజమాన్యం తీరుతో తీవ్ర మనస్తాపానికి గురైన రజియా పరకాల బస్టాండ్ కూడలి వద్ద బైఠాయించి నిరసన తెలిపింది. తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఆమెను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనతో ప్రైవేట్ పాఠశాలల ఫీజుల వసూళ్ల తీరుపై స్థానికంగా చర్చ మొదలైంది. ఫీజుల విషయంలో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం, తల్లిదండ్రుల పట్ల దురుసుగా వ్యవహరించడం సరికాదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజుల వ్యవహారంపై సంబంధిత అధికారులు స్పందించి పర్యవేక్షించాలని అభిప్రాయపడుతున్నారు.

మహిళాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

మహిళా సమాఖ్య భవనాలకు శంకుస్థాపనచేసిన ఎమ్మెల్యే జి ఎస్ ఆర్.



చిట్యాల, నేటిధాత్రి:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని చిట్యాల మండలం లోని పలు గ్రామ ల లో మంగళవారం రోజున మహిళా సమాఖ్య భవనాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ముందుగా ఎమ్మెల్యే కు మహిళలు మంగళహారతులతో పూలతో స్వాగతం పలుకుతూ అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు, అనంతర ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని మహిళల సంక్షేమం కోరే ప్రజా ప్రభుత్వమని అన్నారు, మహిళల కోసం ప్రజా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని మహిళల కోసంవడ్డీ లేని రుణాలు, గృహలక్ష్మి,మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ ఉచిత ప్రయాణం తో పాటు బస్సులకు ఓనర్లను చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు, అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రజా ప్రభుత్వ పాలన సాగుతుందని ఈ సందర్భంగా అన్నారు, మండలంలోని ఈ క్రింది గ్రామాలలో మహిళా సమైక్య భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేయడం జరిగింది, మహిళలు తమ యొక్క సమావేశాలను నిర్వహించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు మహిళా సమైక్య భవనాల నిర్మాణం కోసం మంజూరు చేయడం జరిగిందని వీటిని వీలైనంత త్వరగా నిర్మించుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, అందులో భాగంగా ఏలేటి రామయ్య పల్లి గ్రామంలో మహిళా సమైక్య సంఘం భవనము, అంగన్వాడి భవనము మరియు గ్రామపంచాయతీ భవనము. చింతకుంట రామయ్య పల్లి గ్రామంలో మహిళా సమైక్య సంఘం భవనము.రామచంద్రాపూర్ గ్రామంలో అంగన్వాడి భవనము, మహిళా సమైక్య భవనము మరియు గ్రామ పంచాయితీ భవనము. బావుసింగ్ పల్లి గ్రామంలో అంగన్వాడి భవనము మరియు మహిళా సమైక్య భవనం. చైన్ పాక గ్రామంలో మహిళా సమైక్య సంఘం భవనము.అందుకు తండా గ్రామంలో మహిళా సమైక్య భవనము. గిద్దె ముత్తారం గ్రామంలో మహిళా సమైక్య భవనము.కాల్వపల్లి గ్రామంలో మహిళా సమైక్య భవనము. పాసిగడ్డ తండా గ్రామంలో మహిళా సమైక్య భవనము మరియు అంగన్వాడి భవనముల నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డబ్బేట అనిలు, తహసిల్దార్ వసంతరావు పంచాయతీరాజ్ డిఈ,తిరుపతి,ఐకెపి డిపిఎం సీసీ రమణాదేవి, సాంబశివుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముకిరాల మధుసూదన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ ప్రెసిడెంట్ గూట్ల తిరుపతి,కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గంగాధర్ రవీందర్, యూత్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్, కాంగ్రెస్ నాయకులు చిలకల రాయకుమారు బుర్ర శ్రీనివాసు, బుర్ర లక్ష్మణ్ గౌడ్ , ఆయా గ్రామాల సర్పంచులు కొడారి అశోక్, మటిక మటిక సుజాత రవీందర్, గాజ హేమలత, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ముద్దన నాగరాజు, మహిళా సంఘాల ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



శాయంపేట నేటిధాత్రి:

శాయంపేట మండల కేంద్రంలో ఎస్వి కే హాల్లో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆదేశాల మేరకుబీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి రామస్వామి నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు మాట్లా డుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజలు విసుగెత్తిపోయారు కావున పట్టభద్రులకు ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులను వివరించి మన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే ఇదే తొలిమెట్టుగా మళ్లీ కేసీఆర్ ను గెలిపిస్తారు. మండలం లోని ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులను గుర్తించి, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరి వివరాలను సేకరిం చాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియపై పట్టభద్రులకు అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకునేలా కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలన్నారు.

ఎన్నికల్లో నమోదు అత్యంత కీలకం

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు నమోదు అత్యంత కీలకమని, కేవలం ఎన్నికల సమయంలోనే కాకుండా ఇప్పటి నుంచే గ్రామాల వారీగా కార్యా చరణ రూపొందించుకుని ముందుకు సాగాలని తెలిపారు. ప్రతి గ్రామానికి ప్రత్యేక బాధ్యులను నియ మించుకుని, యువ నాయ కులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. పార్టీ బలోపే తానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని, పట్టభద్రుల సమస్యలను తెలుసుకుంటూ వారికి అండగా నిలవాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమష్టి కృషితో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రామస్వామి నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండ లానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూ భారతి పెండింగ్ దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలి

- భూముల రీసర్వే పనులు వేగవంతం చేయాలి
- రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్





మంచిర్యాల,నేటి ధాత్రి:

భూముల రీసర్వే,భూ భారతి పథకంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించి,నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్‌లోని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాలయం నుంచి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), కలెక్టరేట్ పరిపాలన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా భూ పరిపాలనకు సంబంధించిన వివిధ అంశాలపై సమీక్షించారు.విజిలెన్స్ కేసుల పురోగతి,భూదాన్ భూములు, భూముల రీసర్వే,హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న భూ సంబంధిత కేసులు,భూసేకరణ, భూ భారతి పథకంలోని పాత, కొత్త పెండింగ్ దరఖాస్తుల వరిష్కారంపై జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించారు.యూఎల్‌సీ భూములు,జీవో సంబర్లు 59, 76, 118 కింద పెండింగ్‌లో ఉన్న భూముల క్రమబద్ధీకరణ దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించారు.భూదాన్ భూములకు సంబంధించిన నివేదికలను సిద్ధం చేయాలని, భూముల రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని కమిషనర్ సూచించారు.న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న భూ సంబంధిత కేసుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.భూ భారతి పథకంలో భాగంగా పాత,కొత్త పెండింగ్ దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి, అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరితగతిన వరిష్కరించాలని ఆదేశించారు.విజిలెన్స్,ఇంటెలిజెన్స్ విభాగాలకు సంబంధించిన కేసుల పురోగతిని వేగవంతం చేయాలని, భూ పరిపాలనకు సంబంధించిన పెండింగ్ అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.జీవో నంబర్లు 59, 76, 118 కింద క్రమబద్ధీకరణ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

గడువులోగా దరఖాస్తుల పరిష్కారం

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో భూముల రీసర్వే పనులు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు.భూ భారతి పథకంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.జీవో నంబర్లు 59, 76, 118 కింద ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్,కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే, బీ, డీ సెక్షన్ల సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పురుగు మందులు,బయో మందులపై రైతులకు అవగాహన



నడికూడ,నేటిధాత్రి:

మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలో ఎరువులు, పురుగుమం దులు, విత్తనాల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో రైతులకు పురుగు మందులు,బయో మందులపై అవగాహన కల్పించడం జరిగింది.

అందులో భాగంగా రైతులు అన్ని రకాల పంటల సాగులో వినియోగించే పురుగు మందులు,బయో మందులు,ఇతర వ్యవసాయ సంబంధిత ఉత్పాదకాలను తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి పొందిన అధీకృత డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారి పోరిక జై సింగ్ సూచించారు,రైతులు కొనుగోలు చేసే ప్రతి ఉత్పాదకానికి సంబంధించి తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని,ఇతర ప్రాంతాల నుంచి వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తూ, రైతులకు విడిగా పురుగు మందులు లేదా బయో పురుగు మందులు విక్రయిస్తే రైతులు కొనుగోలు చేయకూడదని అదేవిధంగా ఈ విషయంలో అప్రమత్తంగా ఉండి వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.

అధీకృత లైసెన్స్ లేకుండా లేదా సరైన బిల్లులు ఇవ్వకుండా మందులు విక్రయించే వ్యక్తుల వివరాలను వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారులకు సూచించడం జరిగింది.అనుమతి లేని వ్యక్తుల వద్ద మందులు కొనుగోలు చేయడం వల్ల నకిలీ,నాణ్యత లేని లేదా గడువు ముగిసిన ఉత్పాదకాలు రైతులకు అందే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు.దీనివల్ల పంటలకు నష్టం వాటిల్లడంతో పాటు రైతులు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు.

మండలంలోని డీలర్లు వ్యవసాయ శాఖ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు.లైసెన్స్ పరిధిలో ఉన్న ఉత్పాదకాలను డీలర్లు మాత్రమే విక్రయించాలి ప్రతి విక్రయానికి రైతులకు తప్పనిసరిగా బిల్లు అందించాలి. నాణ్యత ప్రమాణాలు కలిగినఅనుమతి పత్రాలు ఉన్న పురుగుమందులు బయోమందులను మాత్రమే డీలర్లు విక్రయించాలని లేనియెడల శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది.


ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్,మండల వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్,వ్యవసాయ విస్తీర్ణ అధికారి సూత్రపు గోపీనాథ్, డీలర్లు,రైతులు పాల్గొన్నారు.

మహిళను వేధించి కత్తితో బెదిరించిన వ్యక్తి

పని చేస్తున్న చోటికి వెళ్లి దాడి.. పోలీసులకు బాధితురాలి ఫిర్యాదు

పరకాల,నేటిధాత్రి

పరకాల పట్టణంలో ఓ మహిళను గత ఆరు నెలలుగా వేధిస్తూ,కత్తితో బెదిరించి,దాడికి పాల్పడిన ఘటనపై బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది.పోలీసులకు అందిన ఫిర్యాదు వివరాల ప్రకారం పరకాల పట్టణంలోని శ్రీ లక్ష్మీ డ్రెస్సెస్ షాప్‌లో పనిచేస్తున్న మహిళ భర్త ఐదేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.ఆమెకు 13 ఏళ్ల కుమారుడు ఉన్నాడు.కుటుంబ పోషణ నిమిత్తం ఆమె పనిచేస్తూ జీవనం సాగిస్తోంది. ఈ క్రమంలో కొమ్ముల శ్రీనివాస్ (30) అనే వ్యక్తి గత ఆరు నెలలుగా తనను వెంటవడుతూ,అనభ్యంగా ప్రవర్తిస్తూ,ఇష్టంలేని సంబంధం కొనసాగించాలని ఒత్తిడి చేస్తూ వేధిస్తున్నాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. అతని వేధింపులు భరించలేక పని స్థలాన్ని మార్చుకొని మార్కెట్ సమీపంలోని ఓ కిరాణా దుకాణంలో పనిచేయడం ప్రారంభించినట్లు తెలిపింది.అయినప్పటికీ నిందితుడు వేధింపులు ఆపకుండా అక్టోబర్ 28న ఉదయం సుమారు 11 గంటల



సమయంలో వాణి బుక్ స్టాల్ గల్లీలోని ఆమె పని ప్రదేశానికి వచ్చి అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు చేతులతో దాడి చేశాడని, కత్తి చూపిస్తూ చంపుతానని బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొంది.తన కుటుంబ సభ్యులను సైతం బెదిరించినట్లు తెలిపింది.ఈ ఘటనపై బాధితురాలు పరకాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా,పోలీసులు ఫిర్యాదును స్వీకరించి నిందితుడిపై చట్టప్రకారం తదుపరి చర్యలు చేపట్టారు.నంతరం వైద్య అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని,ప్రధాన వైద్య విభాగాలకు ప్రత్యేక వైద్య నిపుణులు సేవలందిస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఖర్చులు భరించలేక అప్పులపాలు కావద్దని,ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సునీల్,అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దాతలు ఆదుకోవాలి

ఇంటి పెద్ద మరణంతో రోడ్డున పడ్డ భార్య మరియు కుమారుల



ఇబ్రహీంపట్నం, నేటిధాత్రి

మండలంలోని వర్షకొండకు గ్రామానికి చెందిన అరెపెల్లి అజయ్ జీవన ఉపాధి కోసం మెకానిక్ మరియు డ్రైవర్ గా , పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. కుటుంబ ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కేందుకు గల్ఫ్ దేశానికి వెళ్లిన అజయ్, అక్కడ తీవ్ర అనారోగ్యానికి గురై స్వగ్రామానికి తిరిగి వచ్చాడు. ప్రాణాలు కాపాడుకునేందుకు ఉన్న కొద్దిపాటి భూమిని అమ్ముకుని, హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో గుండెపోటు రావడంతో తుదిశ్వాస విడిచాడు. కుటుంబ పెద్ద దిక్కు మరణంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. తండ్రిని కోల్పోయి, పిల్లలు అల్లాడుతున్న ఆ పసిపిల్లలు భవిష్యత్తు ఇప్పుడు కష్టంగా మారింది. పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబాన్ని, అనాథలుగా మిగిలిన ఆ చిన్నారులను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. దాతలు, స్వచ్ఛంద సంస్థలు మానవత్వంతో స్పందించి, తోచిన ఆర్థిక సాయం అందించాలని గ్రామస్తులు, కుటుంబీకులు కన్నీటితో వేడుకుంటున్నారు.

నర్సంపేట మున్సిపల్ కమిషనర్‌గా కె.నరేష్ రెడ్డి

పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ సీడీఎంఏ ఉత్తర్వులు



నర్సంపేట,నేటిధాత్రి:

నర్సంపేట మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్‌గా కె.నరేష్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్ ఉ డైరెక్టర్ (సీడీఎంఏ) డాక్టర్ టి.కె. శ్రీదేవి సోమవారం ప్రొసీడింగ్స్ జారీ చేశారు. నరేష్ రెడ్డికి నర్సంపేట మున్సిపల్ కమిషనర్ పోస్టుకు సంబంధించి పూర్తి అదనపు బాధ్యతలను (ఎఫ్ఏసీ) అప్పగించారు.ప్రస్తుతం నరేష్ రెడ్డి, డిప్యూటేషన్ ప్రాతిపదికన మరిపెడ మున్సిపాలిటీ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.నియామకానికి సంబంధించిన కాపీలను వరంగల్ జిల్లా కలెక్టర్, లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్, ఆర్‌డీఎంఏ తదితర అధికారులకు సమాచారం నిమిత్తం పంపినట్లు సీడీఎంఏ కార్యాలయం తెలిపింది.

ప్రాథమిక స్థాయి నుంచే ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలి : ఏఎంఓ ఎం. వెంకటేశ్వర్లు

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలి



కేసముద్రం, నేటిధాత్రి:

ప్రాథమిక స్థాయి నుంచే పునాది విద్య ఎఫ్ ఎల్ ఎన్, కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఏఎంఓ ఎం. వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులకు సూచించారు. కల్వల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో చదవడం, రాయడం, గణిత ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.

ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహిస్తూ, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడానికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. మారుతున్న విద్యా అవసరాలకు అనుగుణంగా బోధనా విధానాల్లో నూతన పద్ధతులను ఎప్పటికప్పుడు అనుసరించాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని నిరంతరం పరిశీలిస్తూ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.

అలాగే నవంబర్ నెలలో పాఠశాలల్లో 100 శాతం విద్యార్థుల హాజరు లక్ష్యంగా పనిచేయాలని ఆదేశించారు. ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని ఎప్పటికప్పుడు తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక ఎంఈఓ కాలేరు యాదగిరి, ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్, మహేష్ కుమార్, కె. సారంగం, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతు సంఘంజిల్లా కమిటీ ఎన్నిక.



చిట్యాల, నేటిధాత్రి :

చిట్యాల మండలంలోని శాంతినగర్ గ్రామంలో మంగళవారం రోజున తెలంగాణ రైతు సంఘం జిల్లా మూడవ మహాసభలు జయప్రదం అయినాయి, ఈ మహాసభ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసిందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్ తెలియజేశారు. జిల్లా అధ్యక్షులుగా కాటారం మండలం శంకరం పల్లి గ్రామానికి చెందిన గుమ్మడి తిరుపతి మొదటిసారి ఎన్నికైనారు, చిట్యాల మండలం కైలాపూర్ గ్రామానికి చెందిన తనను మూడవసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్టు వారు తెలియజేశారు, అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షులుగా దామెర రవేష్(భూపాలపల్లి మండలం), పోలం రాజేందర్(మహాముతారం), జిల్లా సహాయ కార్యదర్శిగా రాధారపు మల్లయ్య(మహా ముత్తారం), సాదు రవి(రేగొండ మండలం), సోషల్ మీడియా బాధ్యులుగా తడగొండ రమేష్(మహా ముత్తారం మండలం)జిల్లా కమిటీ సభ్యులుగా రామచందర్ (టేకుమట్ల మండలం), బాసాని పైడి(చిట్యాలమండలం),అనంత లక్ష్మి(భూపాలపల్లి మండలం) ,దుర్గం రాజేష్(మహా ముత్తారం)ఎన్నికైనారనీ వారు ప్రకటించారు.

కళ్యాణలక్ష్మితో ఆర్థిక భరోసా–ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



కరీంనగర్, నేటిధాత్రి:

పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఆడ పిల్లల పెళ్లికి కల్యాణ లక్ష్మి పథకం ఆర్థిక భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముప్పై మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద రూ. ముప్పై లక్షల ఇరవై ఎనిమిది వేల ఐదు వందల తొమ్మిది రూపాయలు ఆర్థిక సహాయం మంజూరు అయింది. మంగళవారం గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహ జ్యోతి పథకంతో రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, తాహశీల్దార్ అంబటి రజిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంత్రి మహేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిరుత మంగ,మాజీ జెడ్పిటిసి గునుకొండ బాబు, సత్తు కనకయ్య, సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు ముద్దం నగేష్,సర్పంచ్ లు పడాల భాగ్యలక్ష్మి రాజన్న,వేముల భాస్కర్,రామిడి రాజిరెడ్డి,రేండ్ల శ్రీనివాస్, బీర్ల ఆనంద్, ఆరె తేజశ్రీ – రాజశేఖర్, మల్కాపురం రాజేశ్వరి రాజేశం, కడారి రేణుక కనకయ్య, ఈటవేని శ్రీనివాస్, కోలేపాక కవిత మల్లేశం, ధీకొండ బాబలక్ష్మి మధు, దానే అనసూర్య ఓదెలు, గుండవేని లావణ్య తిరుపతి, ఎట్టెపు కనకయ్య, గంకిడి సంధ్య చంద్రారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సాగి అజయ్ రావు, రోమల రమేష్ , కర్ర బాపు రెడ్డి, రాచమల్ల భాస్కర్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, బురుగు గంగన్న, అత్తపురం తిరుపతి, గంగాధర ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు భృతి చెల్లించాలి

- వాడవాడలా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటర్ల నమోదు
- నమోదు గడువు పొడిగించాలని ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి



నర్సంపేట, నేటిధాత్రి:

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు నెలకు రూ. 4 వేల చొప్పున నిరుద్యోగ భృతి చెల్లించాలని బీఆర్ఎస్ మున్సిపల్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జీలు గోనె యువరాజు, రాయిడి దుష్యంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం నర్సంపేట పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకట నారాయణ ఆధ్వర్యంలో 29వ వార్డు సాయిబాబా గుడి ప్రాంతంలో, 5వ వార్డు సర్వాపురం వడ్డెర కాలనీ అధ్యక్షుడు సంపంగి సాలయ్య, కౌన్సిలర్ పోటీ అభ్యర్థి కందికొండ సంధ్య–శ్రీను నేతృత్వంలో 5వ వార్డులో, కౌన్సిలర్ పోటీ అభ్యర్థి పెండెం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 8వ వార్డు ద్వారకపేటలో ఈ నమోదు కార్యక్రమాలు సాగాయి.ఈ సందర్భంగా ఇన్‌చార్జీలు గోనె యువరాజు, రాయిడి దుష్యంత్ రెడ్డి మాట్లాడుతూ... ఉద్యోగాలు వచ్చేవరకు నిరుద్యోగ భృతి ఇస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక నోటిఫికేషన్లు ఇవ్వకుండా, భృతి చెల్లించకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఓటర్ల నమోదుకు నవంబర్ 6తో గడువు ముగుస్తుండగా, గత రెండు రోజులుగా సర్వర్లు సరిగ్గా పనిచేయడం లేదని పేర్కొన్నారు. కాబట్టి పట్టభద్రులు నష్టపోకుండా ఉండేందుకు నమోదు గడువును పొడిగించాలని ఎన్నికల కమిషన్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు బొల్లెపల్లి కమల్, నాగేల్లి అరవింద్, నాగేల్లి శివరామ్, సంపంగి వంశీ తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లిలో కాంగ్రెస్ నూతన కమిటీలు ఎన్నిక

పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తాం: నూతన అధ్యక్షులు

నెక్కొండ, నేటిధాత్రి:

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలు, నెక్కొండ మండల కమిటీ సూచనల మేరకు దాసరి స్వామి ఆధ్వర్యంలో గొల్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీతో పాటు యూత్ కాంగ్రెస్, బీసీ, ఎస్సీ, ఎస్టీ సెల్, ఎన్ఎస్‌యూఐ కమిటీలను ఎన్నుకున్నారు. నెక్కొండ యూత్ కమిటీ సభ్యుల ఆదేశాల మేరకు ఈ ఎన్నికలు నిర్ణయించుకున్నట్లు తెలిపారు

గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వంగ రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అప్పం రాంప్రసాద్ ఎన్నికయ్యారు. బీసీ సెల్ అధ్యక్షుడిగా బట్టు దేవేందర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా భూక్య లింగం, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా బిర్రు మధుకర్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా అప్పం శివసాగర్ ఎన్నికయ్యారు. అన్ని కమిటీలకు దాసరి స్వామిని గౌరవ అధ్యక్షుడిగా, పది మందిని గౌరవ సలహాదారులుగా నియమించారు.



ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వంగ రాజు, అప్పం రాంప్రసాద్ మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల అధ్యక్షుడు లావుడ్య తిరుమల్‌తో పాటు గ్రామ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.

కార్యకర్త కుటుంబాలకు అండగా ఉంటా

శాసనమండలి ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

మొగుళ్లపల్లి, నేటిధాత్రి:

కార్యకర్తల కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటానని శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం కొరికిశాల గ్రామ మాజీ సర్పంచ్ దానబోయిన రాములు కుమారుడు జశ్వంత్ హైదరాబాద్ లో జరిగిన బైక్ ప్రమాదంలో మృతి చెందాడు. సోమవారంరాత్రి స్వగ్రామం కొరికిశాలలో జరిగిన అంత్యక్రియలకు శాసనమండలి ప్రతివక్ష నేత సిరికొండ మధుసూదనాచారి హాజరయ్యారు.

జశ్వంత్ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ సర్పంచ్ రాములు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని, ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలమని, వారి కుటుంబాలకు కష్టకాలంలో అండగా ఉండటం తమ బాధ్యత అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామస్తులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కొరికిశాలలో మాజీ సర్పంచ్ కుమారుడి అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

ప్రభుత్వ భూమిలో దర్జాగా రోడ్డు!





- సర్వే నివేదికను బయటపెట్టని రెవెన్యూ యంత్రాంగం
- నోటీసుల పేరుతో కాలయాపన.. ప్రశ్నిస్తే అధికారుల అసహనం
- కిష్టారెడ్డిపేట–పటేల్‌గూడలో ప్రభుత్వ భూములకు రక్షణ కరువు!

30 రోజులుగా అధికారుల చోద్యం.. ఆక్రమణ ఆరోపణలపై చర్యలేవీ?







నేటిధాత్రి, పాటన్‌చేరు:

ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులే ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారా? ప్రజా ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన యంత్రాంగం బాధ్యతను విస్మరిస్తోందా? అమీన్‌పూర్ పరిధిలోని కిష్టారెడ్డిపేట--పటేల్‌గూడ ప్రాంతంలో చోటుచేసుకున్న పరిణామాలు ఈ ప్రశ్నలకు తావిస్తున్నాయి. సర్వే నంబర్ 213లోని ప్రభుత్వ భూమిలో విల్లాలకు రోడ్డు నిర్మించి వినియోగిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నా అధికారుల నుంచి స్పష్టమైన స్పందన కరువైంది. సుమారు 30 రోజులుగా ఫిర్యాదులు, ప్రశ్నలు, హామీలకే వ్యవహారం పరిమితమవుతుండటంపై స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ భూమిలో ప్రైవేటు రహదారి!

సర్వే నంబర్ 213లో మొత్తం 2 ఎకరాల 11 గుంటల భూమి ఉండగా, అందులో ఎకరాకు పైగా భూమిని ముగ్గురికి అసైన్ చేసినట్లు సమాచారం. అయితే ఈ భూమిలో నుంచి ఓ విల్లా ప్రాజెక్టుకు రహదారి నిర్మించి వినియోగిస్తున్నారు. అసైన్‌మెంట్ భూమిని ప్రైవేటు వ్యక్తులకు విక్రయించారన్న ప్రచారం కూడా స్థానికంగా జరుగుతోంది. ప్రభుత్వ భూమిలో రహదారి నిర్మాణానికి అనుమతి ఎవరిచ్చారు? అసైన్‌మెంట్ భూమి నిబంధనలకు విరుద్ధంగా చేతులు మారిందా? ప్రభుత్వ భూమిని ప్రైవేటు అవసరాలకు వినియోగించుకునే పరిస్థితి ఎలా ఏర్పడింది? అన్న ప్రశ్నలకు అధికారులే సమాధానం చెప్పాల్సి ఉంది.

30 రోజులుగా ఏం చేస్తున్నారు?

ప్రభుత్వ భూమిలో రోడ్డు నిర్మాణం జరుగుతోందని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి నెల రోజులు కావస్తున్నా క్షేత్రస్థాయిలో స్పష్టమైన చర్యలు కనిపించడం లేదు. ఒకసారి నోటీసులు ఇస్తామని, మరోసారి పరిశీలిస్తామని చెబుతూ రోజులు గడుపుతున్నారే తప్ప సమస్యకు పరిష్కారం చూపడం లేదని ఫిర్యాదుదారులు వాపోతున్నారు. ప్రభుత్వ ఆస్తి ఆక్రమణకు గురవుతోందన్న ఫిర్యాదుపై ఇంతకాలం మౌనం వహించడానికి కారణమేమిటన్నది అంతుచిక్కడం లేదు.

ప్రశ్నిస్తే అసహనం.. సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం!

ప్రభుత్వ భూమిలో రోడ్డు నిర్మాణంపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సిన అధికారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. 'మాకు ఇంకేం పని లేదా? ఇదొక్కటే పనా?' అంటూ ప్రశ్నించే వారిపైనే అసహనం వ్యక్తం చేస్తూ సమస్యను పక్క దారి పట్టించేలా వ్యవహరిస్తున్నారు. ఒక అధికారి నుంచి మరో అధికారికి బాధ్యతలు నెట్టివేస్తూ కాలయాపన చేస్తున్నారు. ప్రజా ఆస్తుల పరిరక్షణపై ప్రశ్నించడం తప్పా? అధికారులను నిలదీయకూడదా? అన్న ప్రశ్నలు ఇప్పుడు స్థానికంగా వినిపిస్తున్నాయి.

సర్వే నివేదిక ఎక్కడ? ఎమ్మార్వో సమాధానం చెప్పరా?

ఈ వ్యవహారంలో అసలు వాస్తవాలను తేల్చాల్సింది సర్వే నివేదికే. రోడ్డు ప్రభుత్వ భూమిలో ఉందా? అసైన్‌మెంట్ భూమి ఎంత మేరకు వినియోగంలోకి వచ్చింది? సర్వే నంబర్ 213లోని భూమి హద్దుల పరిస్థితి ఏమిటి? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. సర్వే ప్రక్రియ జరిగినట్లు తెలుస్తున్నప్పటికీ నివేదికలోని వివరాలను వెల్లడించకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సర్వే నివేదికను బయటపెడితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి కదా? మరి దానిని వెల్లడించడంలో జాప్యం ఎందుకు? అన్న ప్రశ్నలకు అమీన్‌పూర్ తహసీల్దార్ సమాధానం చెప్పాల్సి ఉంది.

నోటీసులే పరిష్కారమా?

ప్రభుత్వ భూముల పరిరక్షణ అనేది రెవెన్యూ అధికారుల ప్రధాన బాధ్యతల్లో ఒకటి. ఆక్రమణ ఫిర్యాదు అందిన వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, రికార్డులతో హద్దులను నిర్ధారించి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి. కానీ ఇక్కడ నోటీసుల పేరుతో కాలయాపన జరుగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నోటీసులు ఇచ్చారా? ఎవరికి ఇచ్చారు? ఇచ్చినట్లయితే తదుపరి చర్యలేమిటి? అన్న విషయాల్లోనూ స్పష్టత లేదు. నోటీసులు ఇవ్వడం ఒక్కటే బాధ్యతగా భావిస్తే ప్రభుత్వ భూములకు రక్షణ ఎలా లభిస్తుందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మొదట రోడ్డు.. ఆ తర్వాత ఆక్రమణల విస్తరణ!

ప్రభుత్వ భూముల్లో తొలుత రోడ్లు, ఇతర సదుపాయాల పేరుతో ప్రైవేటు వినియోగం ప్రారంభమై, క్రమంగా ఆక్రమణలు విస్తరించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రారంభంలోనే అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు మౌనంగా ఉంటే భవిష్యత్తులో ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడం కష్టమవుతుందని హెచ్చరిస్తున్నారు. ఈ వ్యవహారంలో తెరవెనుక ఎవరున్నారు? అధికారులపై ఏమైనా ఒత్తిళ్లు ఉన్నాయా? లేక నిర్లక్ష్యమే కారణమా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వీటన్నింటిపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది.

కలెక్టర్ అయినా స్పందిస్తారా?

నెల రోజులుగా సాగుతున్న ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, ఆర్డీవో ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. సర్వే నంబర్ 213కు సంబంధించిన రెవెన్యూ రికార్డులు, అసైన్‌మెంట్ వివరాలు, క్షేత్రస్థాయి సర్వే నివేదికను పరిశీలించి వాస్తవాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూమిలో అక్రమంగా రోడ్డు నిర్మించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కోరుతున్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులే ఫిర్యాదులపై స్పందించకుండా కాలయాపన చేస్తే ఆక్రమణదారులకు పరోక్షంగా అవకాశం ఇచ్చినట్లే అవుతుంది. ప్రజలు ప్రశ్నిస్తే అసహనం ప్రదర్శించడం కాదు.. వారి ప్రశ్నలకు సమాధానం చెప్పడం అధికారుల బాధ్యత. ఇప్పటికైనా అమీన్‌పూర్ రెవెన్యూ యంత్రాంగం మేల్కొని సర్వే నివేదికను బహిర్గతం చేస్తుందా? లేక నోటీసులు, పరిశీలనల పేరుతో మరికొంతకాలం వ్యవహారాన్ని సాగదీస్తుందా? అన్నది వేచి చూడాలి.

మధ్యప్రదేశ్ లో విద్యార్థిని వైష్ణవి ఆత్మహత్య



నర్సంపేట, నేటిధాత్రి:

నర్సంపేట మండలం చంద్రయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలో బుచ్చినాయక్ తండాకు చెందిన బీటెక్ విద్యార్థిని వాంకుడోతు వైష్ణవి గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది.గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వాంకడోత్ కమల సమ్మయ్య దంపతుల పెద్దకూతురు వైష్ణవి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్ పూర్ జిల్లా ఐఐఐటీ డిఎం యూనివర్సిటీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నది. చదువుల్లో ఉత్తమ ఫలితాల్లో రాణిస్తున్న వైష్ణవి చురుగ్గా ఉండేది. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులు బంధువులతో ఆప్యాయంగా ఫోన్ ద్వారా మాట్లాడిన వైష్ణవి మరో మరో ముగ్గురు స్నేహితురాళ్లతోపాటు కలిసి ఉండేది. తోటి స్నేహితురాలు ముగ్గురు కాలేజీకి వెళ్లగా మృతురాలు వైష్ణవి వెళ్లకుండా రూములోనే ఉన్నది. వారు కాలేజీకి వెళ్లి రూమ్ కి రాగా తలుపులు వేసి ఉండడంతో కిటికీలు నుంచి చూడగా వైష్ణవి ఫ్యానుకు ఉరివేసుకొని మృతి చెందింది. ప్రస్తుతం వైష్ణవి బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న క్రమంలో ఇంటెన్షిప్ పేరుతో చెన్నారావుపేట మండలం పాపయ్యపేట సమీప ఒక తండాకు చెందిన ఒక వ్యక్తి హైదరాబాదులో సాఫ్ట్ వేర్ కంపెనీ నాదే ఉన్నది అంటూ వలవేసి మోసం చేసినట్లు దీంతో వైష్ణవి అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. కాగా వైష్ణవి మృతి పట్ల మధ్యప్రదేశ్ పోలీసులు పూర్తిస్థాయిలో విచారిస్తున్నట్లు తెలిసింది.

గణపురం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి



గణపురం నేటిధాత్రి:

గణపురం మండలంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వర్షాలు సకాలంలో కురవకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటల సాగు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో అన్నదాతలు ఆర్థికంగా నష్టపోతున్నారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల కష్టాలను ప్రభుత్వం గుర్తించి గణపురం మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి పంటల పరిస్థితిని పరిశీలించాలని కోరారు. వెంటనే కరువు మండలంగా ప్రకటించి రైతులకు తగిన నష్టపరిహారం, ప్రభుత్వ సహాయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.రైతులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించాలి.

గణపురం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంలో జాప్యం చేస్తే రైతుల పక్షాన పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు

వ్యవసాయ ట్రాక్టర్లతో వాణిజ్య రవాణా

మూడు ట్రాక్టర్లు సీజ్ చేసిన రవాణాశాఖ అధికారులు



భూపాలపల్లి నేటిధాత్రి:

వ్యవసాయ అవసరాల కోసం వినియోగించాల్సిన ట్రాక్టర్లతో వాణిజ్య రవాణా చేపడుతున్న వారిపై భూపాలపల్లి రవాణాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. వ్యవసాయ ట్రాక్టర్లను కమర్షియల్ అవసరాలకు ఉపయోగిస్తూ మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. పట్టణంలోని మంజూరు నగర్, బాంబులగడ్డ ప్రాంతాల్లో రవాణాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అవసరాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న ట్రాక్టర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తూ మట్టి రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న మూడు ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసి సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఫహిమ సుల్తానా, శ్రీనివాస్ పాల్గొన్నారు. వ్యవసాయ ట్రాక్టర్లను వాణిజ్య రవాణాకు వినియోగించడం నిబంధనలకు విరుద్ధమని, నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై తనిఖీలు కొనసాగిస్తూ చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు.

కాకతీయ హై స్కూల్ లో ఇంగ్లీష్ ఫెస్ట్ కార్యక్రమం.



చిట్యాల, నేటిధాత్రి:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని చిట్యాల మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో ఇంగ్లీష్ ఫెస్ట్ కార్యక్రమము నిర్వహించడం జరిగింది ఇంగ్లీష్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులు స్కిడ్ రూపంలో ప్రదర్శించడం జరిగింది ముఖ్యంగా వాతావరణంలో వచ్చిన మార్పులతో రాబోయే రోజుల్లో ఎల్నీనో ప్రభావముతో కరెంటు ప్రాబ్లమ్ నీటి కొరత ఏర్పడుతుంది అనే అంశమును అలాగే సెల్ ను తరచుగావిద్యార్థులు ఉపయోగించడం వలన చదువులో వారికి కలిగే ఆటంకములను నాటిక రూపంలో ప్రదర్శించి ఆటపాటలతో సమాజానికి మంచి మెసేజ్లు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ మహమ్మద్ ఆఫీస్ డైరెక్టర్ ఫర్హిన్ అజ్మీ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై ఎర్రబెల్లి సమీక్ష



- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి
- కరెంట్ కోతలు.. దేవాదుల నిర్లక్ష్యంపై రేవంత్ ప్రభుత్వంపై విమర్శలు

పర్వతగిరి, నేటిధాత్రి:

రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నవంబర్ 3న పర్వతగిరి మండల కేంద్రంలోని తన నివాసంలో పార్టీ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఓటరు నమోదు కార్యక్రమం పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలని, గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పట్టభద్రుల భాగస్వామ్యాన్ని పెంచాలని కోరారు.

కరెంట్ కోతలపై ప్రభుత్వాన్ని నిలదీసిన ఎర్రబెల్లి

రాష్ట్రంలో విద్యుత్ కోతలు, దేవాదుల ప్రాజెక్టు నిర్వహణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. కరోనా సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు నీరు, విద్యుత్‌తో పాటు అవసరమైన సేవలు అందేలా చర్యలు తీసుకున్నారని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం మాత్రం విద్యుత్ సమస్యల పరిష్కారంలో చేతులెత్తేస్తోందని ఆరోపించారు.

దేవాదుల ప్రాజెక్టులో పంపులు ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రశ్నించారు. మోటార్ల మరమ్మతులకు కూడా నిధులు లేవని అధికారులు చెబుతున్న పరిస్థితి నెలకొందని విమర్శించారు. ఎనిమిది నెలలపాటు కష్టాలు తప్పవంటూ ముఖ్యమంత్రి ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ కోతలకు ప్రభుత్వ వైఫల్యమే కారణమని విమర్శించారు.

తెలంగాణలో భూముల ధరలు తగ్గుతున్నాయని, ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్నాయని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు మాదిరిగా పరిపాలనలో సమస్యలను ఎదుర్కొని పరిష్కరించాలే తప్ప చేతులెత్తేయడం సరికాదని వ్యాఖ్యానించారు.

ఈ సమావేశంలో మండల బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం

పరకాల ఆసుపత్రిని సందర్శించి సేవలను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి



పరకాల,నేటిధాత్రి

పేద,మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.పరకాల నూతన ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వైద్య సేవలు,రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు.రోగులతో మాట్లాడి వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు.అనంతరం వైద్య అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని,ప్రధాన వైద్య విభాగాలకు ప్రత్యేక వైద్య నిపుణులు సేవలందిస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఖర్చులు భరించలేక అప్పులపాలు కావద్దని,ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సునీల్,అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భూపాలపల్లి జిల్లాలో అంబేద్కర్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలి



భూపాలపల్లి , నేటిధాత్రి:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి సుకీర్తి కి వినతిపత్రం అందజేసిన వికేసి పార్టీ యూత్ రాష్ట్ర అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బహుజన పేద విద్యార్థులకు

నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత పోటీ పరీక్షల కోచింగ్ అందించేందుకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వెంటనే అంబేద్కర్ కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో అధిక ఫీజులు చెల్లించలేక ఎంతోమంది పేద విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అవకాశాలను కోల్పోతున్నారు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉచిత కోచింగ్ అందించడం ప్రభుత్వ బాధ్యత అని వారు అన్నారు

జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు, పేద విద్యార్థులకు అంబేద్కర్ కోచింగ్ సెంటర్ ద్వారా ఉచితంగా పోటీ పరీక్షల శిక్షణ అందించి, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరుతూ భూపాలపల్లి జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి సుకీర్తి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అని ఆయన అన్నారు సానుకూలంగా స్పందించిన జిల్లా అధికారికి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, త్వరలోనే భూపాలపల్లి జిల్లాలో అంబేద్కర్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు అయ్యే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వికేసి విద్యార్థి విభాగం నాయకులు రదపాక భాస్కర్ ధనుష్ తదితరులు పాల్గొన్నారు

మురసు తుఫాన్ ఎఫెక్ట్.. సూర్యాపేట జిల్లాకు భారీ వర్ష సూచన



సూర్యాపేట, నేటి ధాత్రి : మురసు తుఫాన్ ప్రభావంతో రాబోయే కొన్ని గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. సూర్యాపేట జిల్లావ్యాప్తంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా కోదాడ, హుజూర్‌నగర్ డివిజన్లలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు.వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించారు. అవసరం లేని ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని కోరారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, అధికారుల సూచనలను అనుసరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజు, డిపిఓ యాదగిరి, డిఎన్ఓ మోహనబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరకాల కాలనీలకు కొత్త కళ..

అభివృద్ధి పనులతో మారుతున్న పట్టణ రూపురేఖలు





- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చొరవతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు
- సీసీ రోడ్లు,మురికి కాలువల నిర్మాణంతో మెరుగుపడుతున్న మౌలిక సదుపాయాలు
- అభివృద్ధితో పాటు పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి చెత్త డబ్బాలు ఏర్పాటు చేయాలని ప్రజల విజ్ఞప్తి

పరకాల,నేటిధాత్రి:

పరకాల పట్టణంలో అభివృద్ధి పనులతో కాలనీల రూపురేఖలు మారుతున్నాయి. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చొరవతో వివిధ కాలనీల్లో సీసీ రోడ్లు,మురికి కాలువల నిర్మాణ పనులు చేపడుతున్నారు. దీంతో మౌలిక సదుపాయాలు మెరుగుపడుతూ కాలనీలకు కొత్త కళ సంతరించుకుంటోంది. గతంలో రాకపోకలకు ఇబ్బందులు ఎదురైన ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం ప్రజలకు ఊరటనిస్తోంది.

అభివృద్ధి పనులతో మెరుగైన సౌకర్యాలు

పట్టణంలోని పలు కాలనీల్లో సీసీ రోడ్లు,మురికి కాలువల నిర్మాణంతో ప్రజల రాకపోకలు సులభతరమవుతున్నాయి. మౌలిక సదుపాయాల కల్పనతో నిత్యజీవితంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతున్నాయి. ఇదే తరహాలో పట్టణంలోని మిగిలిన కాలనీల్లోనూ అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

పట్టణంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నప్పటికీ పారిశుద్ధ్య సమస్యలు కూడా ఉన్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. ముఖ్యంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద,కాలనీల కూడళ్లలో,ప్రధాన రహదారుల పక్కన చెత్త పేరుకుపోవడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారానికి మున్సిపాలిటీ అధికారులు అవసరమైన ప్రాంతాలను గుర్తించి ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద,కూడళ్లలో,రహదారుల పక్కన తగిన సంఖ్యలో చెత్త డబ్బాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. వాటి నుంచి ప్రతిరోజూ చెత్తను తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తూ పారిశుద్ధ్య సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని కోరుతున్నారు.

అభివృద్ధితో పాటు పరిశుభ్రతకూ ప్రాధాన్యం

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చొరవతో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు తోడుగా పారిశుద్ధ్యంపై కూడా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. సీసీ రోడ్లు,డ్రైనేజీ నిర్మాణాలతో పాటు చెత్త నిర్వహణ,చెత్త డబ్బాల ఏర్పాటు,మురికి కాలువల శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తే పట్టణ ప్రజలకు మరింత మెరుగైన వాతావరణం అందుతుందని అభిప్రాయపడుతున్నారు. పరకాలను అభివృద్ధితో పాటు పరిశుభ్రతలోనూ ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు,మున్సిపల్ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు కావాలి



- బొల్లికుంటలో ఓటరు నమోదు ప్రచారం
- ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని పట్టభద్రులకు విజ్ఞప్తి
- బీఆర్ఎస్వీ నాయకుడు పసునూరి ప్రవీణ్ (టోనీ)

వరంగల్ , నేటిధాత్రి:

వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కేయూ బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం నాయకుడు పసునూరి ప్రవీణ్ (టోనీ) కోరారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు 17వ డివిజన్ పరిధిలోని బొల్లికుంట గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో పట్టభద్రులను కలిసి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు.

ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కందిక కొమ్ములు, కందిక సమ్మయ్య, సదువల యాకూబ్, ఇల్లందుల సందీప్, పసునూరి ప్రదీప్, కందిక పాపారావు, జన్ను ప్రవీణ్, కందిక ప్రకాష్, సదిరం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా మాటలన్నీ అబద్ధాలే..

- గోద్రా ఘటన నుంచి నేటి వరకు అబద్ధాలతోనే రాజకీయాలు చేస్తున్నారంటూ ఆరోపణ



- దేశ జనాభా పెరుగుతుంటే ఓటర్ల సంఖ్య ఎందుకు తగ్గుతోంది?
- 2024లో ఓటేసిన వారికే నోటీసులు ఇవ్వడంపై నిలదీత
- తెలంగాణకు 12 ఏళ్లలో ఏం చేశారు? విభజన హామీలు ఏమయ్యాయి?
- రాజ్యాంగ పరిరక్షణ యాత్ర పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని రాయపురం సాంబయ్య విమర్శలు

ఐనవోలు (వరంగల్ జిల్లా) నేటిధాత్రి:

కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై రాయపురం సాంబయ్య తీవ్ర విమర్శలు చేశారు. గుజరాత్ గోద్రా ఘటన నుంచి నేటి వరకు అబద్ధాలతోనే రాజకీయంగా ఎదుగుతున్నారని ఆరోపించారు. దేశంలో జనాభా పెరుగుతున్నప్పుడు ఓటర్ల సంఖ్య పెరగాల్సింది పోయి తగ్గడం వెనుక కారణమేంటని ప్రశ్నించారు. 2024 ఎన్నికల్లో ఓటు వేసిన వారికే ఇప్పుడు నోటీసులు ఎందుకు ఇస్తున్నారని నిలదీశారు. తనకు కూడా నోటీసు వచ్చిందని, ఓటర్లకు నోటీసులు ఇచ్చే అధికారం మీకు ఎవరిచ్చారని ప్రశ్నించారు.

రాజ్యాంగం, ప్రతిపక్షాలపై ఎదురుదాడి చేస్తూ విమర్శించే వారిని విదేశీ శక్తులుగా, విదేశీయులుగా ముద్ర వేస్తూ మత రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ఇలాంటి రాజకీయాలపై అమిత్ షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్రానికి 12 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చారో చెప్పాలని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యతను విస్మరిస్తూ, మరోవైపు రాజ్యాంగ పరిరక్షణ యాత్ర పేరుతో పర్యటించడం ఏమిటని రాయపురం సాంబయ్య ప్రశ్నించారు.

రైతాంగాన్ని ఆదుకోవడానికి కరువు సహాయం అందించాలి : మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



కరీంనగర్, నేటిధాత్రి:

రాష్ట్రంలో ఎల్.ని.నో ప్రభావం మూలంగా తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే జాతీయ విపత్తుగా ప్రకటించి, కరువు సహాయ చర్యలు చేపట్టడానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో కరువు ప్రాంతాలలో సిపిఐ బృందాలు పర్యటిస్తున్న నేపథ్యంలో మంగళవారం కరీంనగర్ జిల్లా రామడుగు మండలం మోతే గ్రామంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో కలిసి చాడ వెంకటరెడ్డి ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు పరిస్థితులు స్పష్టంగా కనబడుతున్నాయని, వర్షపాతం తక్కువ నమోదు కావడం మూలంగా రైతులు వేసిన పంటలు ఎండిపోతున్నాయని, ఎకరానికి ముష్టి నుండి యాభై వేల వరకు పెట్టుబడులు పెట్టి వరి పంట వేస్తే సాగునీరు అందక వర్షాలు కురవక ఆపంటలు ఎండిపోతున్నాయని, రామడుగు మండలం మోతే గ్రామానికి చెందిన లత అనే మహిళ ఒక ఎకరం పదిహేను గుంటల పోలం వేస్తే పూర్తిగా ఎండిపోయి తీవ్ర నష్టం వాటిల్లిందని తమతో ఆవేదన వ్యక్తం చేసిందన్నారు. మెట్ట ప్రాంతాలకు సాగునీరు అందించడానికి గోదావరి జలాలను ఎత్తిపోతల ద్వారా అందించాలని కీర్తిశేషులు చీఫ్ ఇంజనీరు శివరామకృష్ణయ్య ఆనాడు ప్రతిపాదన చేసినప్పటికీ అమలుకు నోచుకోలేదని, సిపిఐ మొదటి నుంచి పోరాటాలు చేస్తుందని, అది సాధ్యం కాకపోవడం మూలంగా వరద కాలువ ద్వారా సాగునీరు అందిస్తామని ముష్టి ఐదు ఏళ్లుగా పాలకులు చెబుతున్నారు తప్ప అమలు కావడంలేదని, పాలకులు మారుతున్నారు తప్ప రైతులకు సాగునీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్. ని.నో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారని, ఇటీవల అఖిలపక్ష సమావేశం కూడా నిర్వహించారని, మరిన్ని సమావేశాలు, సమీక్షలు నిర్వహించి రైతులకు మేలు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు కరువు ప్రాంతాల్లో పర్యటించి ఆయా మండలాల్లో ఎండిపోయిన పంటలను పరిశీలించి నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి పంపాలని కంటి తుడుపు చర్యగా కేవలం కొన్ని మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడం బాధాకరమని అన్నారు. కరువుతో అల్లాడుతున్న రైతాంగాన్ని ఆదుకోవడం కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి జాతీయ విపత్తుగా ప్రకటించడానికి కృషి చేయాలని, కేంద్రం నుండి ప్రత్యేక నిధులను విడుదల చేయడానికి ప్రయత్నించాలని, ఎండిపోయిన వరి పంటకు ఎకరానికి ముష్టి వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ బృందాలు కరువు ప్రాంతాలను పర్యటించి, రైతుల కష్టాలను ఎండిపోయిన పంటలను ప్రత్యక్షంగా తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని ఈనెల10వ తేదిన అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తున్నామని వెంకటరెడ్డి తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ తీవ్రమైన కరువుతో కొట్టుమిట్టాడుతున్న ప్రాంతాలను గుర్తించడంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారని, ఏసీ గదుల్లో కూర్చొని, కేవలం వర్షపాత నమోదును దృష్టిలో పెట్టుకొని కరువు మండలాలను గుర్తించడం కారణమని, కరీంనగర్ జిల్లాలో కేవలం హుజురాబాద్, కరీంనగర్ అర్బన్, కరీంనగర్ రూరల్ ప్రాంతాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడం హాస్యాస్పదమని, జిల్లా వ్యాప్తంగా అనేక మండలాల్లో సాగునీటి ఎద్దడి, కరెంటు సక్రమంగా అందించకపోవడం మూలంగా రైతుల పంటలు ఎండిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అధికారులను క్షేత్రస్థాయి పంటల పరిశీలనకు పంపించి పంటల నష్టాన్ని అంచనా వేసి జిల్లాలోని మిగతా మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించడానికి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రైతుల పక్షాన సిపిఐ పోరాటాలకు సిద్ధం కాక తప్పదని శ్రీనివాస్ తెలిపారు. పంటల పరిశీలన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి అందె స్వామి జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, గూడెం లక్ష్మీ, నాగెల్లి లక్ష్మారెడ్డి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి,పిట్టల సమ్మయ్య, న్యాలపట్ల రాజు, సిపిఐ రామడుగు మండల కార్యదర్శి ఉమ్మెంతల రవీందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, మచ్చ రమేష్, అందె చిన్న స్వామి, మాజీ మండల కార్యదర్శి గొడిసెల తిరుపతి గౌడ్, నాయకులు వేముల మల్లేశం, మచ్చ నర్సయ్య, గోలీ బాపురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జశ్వంత్ మృతి తీరని లోటు

రోడ్డు ప్రమాదంపై పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు దిగ్భ్రాంతి



మొగుళ్లపల్లి, నేటిధాత్రి:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం కొరికిశాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దానబోయిన రాములు కుమారుడు జశ్వంత్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు అన్నారు.

కొరికిశాల గ్రామానికి వెళ్లిన ఆయన జశ్వంత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిన్న వయస్సులోనే రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. మృతుడి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో రాములు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, సహకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కులమతాల మధ్య చిచ్చు పెట్టే బీజేపీని తెలంగాణలోకి రానివ్వం

రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యం



- బీజేపీ అధికారంలోకి వస్తుందన్న కలలు కల్లలే
- ప్రజాస్వామ్యంలో అంతిమ తీర్పు ప్రజలదే
- డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఘాటు వ్యాఖ్యలు

నేటిధాత్రి, హైదరాబాద్, :

కులమతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న బీజేపీని తెలంగాణలోకి రానివ్వబోమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు. కూకట్‌పల్లిలో జరిగిన సమావేశంలో బీజేపీ నేతలు తెలంగాణలో అధికారంలోకి వస్తామని, కాంగ్రెస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తామని చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.

ప్రజాస్వామ్యంలో అధికారం ఎవరి చేతుల్లో ఉండాలనేది నాయకుల ప్రకటనలతో కాదని, ప్రజల తీర్పుతోనే నిర్ణయమవుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తామన్న బీజేపీ నేతల ఆశలు నెరవేరవని వ్యాఖ్యానించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తూ ప్రజల తరపున పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల లక్ష్యమని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందన్నారు. కులమతాల మధ్య విభేదాలు సృష్టించే రాజకీయాలను తెలంగాణ ప్రజలు అంగీకరించరని, బీజేపీకి ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన సమాధానం చెబుతారని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పేర్కొన్నారు.

డిసెంబర్ 15 నుంచి ఆశాల నిరవధిక సమ్మె



నర్సంపేట, నేటిధాత్రి:

తమ సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే డిసెంబర్ 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా విధులు బహిష్కరించి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు బిఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు తెలిపారు. మంగళవారం నర్సంపేట ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి,బాంజీపేట మెడికల్ ఆఫీసర్లకు ఆశా కార్యకర్తలతో కలిసి సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా యువరాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు నెలకు రూ. 18 వేల ఫిక్స్ వేతనం ఇస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి మాట తప్పిందని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీపీ యూనిట్ అధ్యక్షురాలు సంధ్య, బాంజీపేట పీహెచ్ సీ అధ్యక్షురాలు సునీత, నాయకులు లలిత, రమ, సరోజన, లత, విజయ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. రమణారావు



భూపాలపల్లి నేటిధాత్రి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భూపాలపల్లిలో నవంబర్ 3వ తేదీన అంతర్జాతీయ జీవావరణ మండలాల దినోత్సవాన్ని కళాశాల వృక్షశాస్త్ర జంతుశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో సంయుక్తంగా ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రీన్ వారియర్ చంద్రశేఖర్ పాల్గొని జీవావరణ రిజర్వుల ప్రాముఖ్యత, ప్రకృతి పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణ, పర్యావరణ సమతుల్యత ఆవశ్యకత గురించి వివరించారు. అడవులు, వన్యప్రాణులు, సహజ వనరులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. రమణారావు మాట్లాడుతూ, ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవడం ద్వారా మాత్రమే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించగలమని తెలిపారు. ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని, మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం, సహజ వనరులను పొదుపుగా వినియోగించడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆర్. శ్రీధర్, టి. శ్రీధర్, ఎ. దేవేందర్, కె. శ్రీనివాస్, బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొని జీవవైవిధ్య పరిరక్షణపై అవగాహన పొందారు

బడిలో మద్యం సేవిస్తూ పట్టుబడ్డ హెడ్‌మాస్టర్



ఆదిలాబాద్, నేటిధాత్రి: విద్యా బుద్ధులు నేర్పి పిల్లలకు ఆదర్శంగా ఉండాల్సిన ఉపాధ్యాయుడు తప్పుదారి పట్టాడు. ఏకంగా పాఠశాలలోనే మద్యం తాగుతూ పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే..ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం గంభీరావుపేట ఎంపీయూపీఎస్ పాఠశాలలో హెడ్‌మాస్టర్ శ్రీనివాస్ మద్యం సేవించి స్కూలుకు వస్తున్నాడని విద్యార్థులు అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు గ్రామస్తులు హెడ్‌మాస్టర్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని ఎంఈవోకు ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మున్సిపల్ కమిషనర్ కు సిపిఐ పట్టణ కమిటీ వినతిపత్రం



- అభివృద్ధి పేరుతో చిరు వ్యాపారుల జీవితాలు ఆగం
- చిరు వ్యాపారులకు వెంటనే ప్రత్యామ్నాయ షెల్టర్లు ఏర్పాటు చేయాలి
- సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు.ప్రవీణ్ కుమార్

భూపాలపల్లి నేటిధాత్రి

భూపాలపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్డు వెడల్పు పనుల కోసం తమ దుకాణాలను స్వచ్ఛందంగా తొలగించుకొని ప్రభుత్వానికి సహకరించిన చిరు వ్యాపారులు ప్రస్తుతం ఉపాధి కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఐ భూపాలపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత నెల రోజులుగా వ్యాపారాలు లేక కుటుంబ పోషణ భారంగా మారిందని, దసరా, దీపావళి పండుగల సీజన్‌లో కూడా ఉపాధి కోల్పోయారని, బ్యాంకు ఈఎంఐలు, అప్పులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చిరు వ్యాపారస్తులు సుమారు 200 పైగా కుటుంబాలు ఆగం అయ్యారు అని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన చిరు వ్యాపారులను గుర్తించి ప్రత్యామ్నాయ వ్యాపార స్థలాలు, పక్కా షెల్టర్లు ఏర్పాటు చేయాలని ప్రవీణ్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు నూకల చంద్రమౌళి, సిపిఐ కౌన్సిలర్ వేముల జ్యోతి శ్రీకాంత్,గోలి లావణ్య,గుర్రం సంపత్, పెద్దమాముల సంధ్య, సుభద్ర, చిరు వ్యాపారస్తులు రంజిత్, జంపాల తిరుపతి, సతీష్, బోడ బిల్ సింగ్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999